
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
పెద్దపల్లి
మంగళవారం ▪ 1-8-2017

ఉద్వేగం.. ఉత్కంఠ


నేరెళ్ల బాధితులతో మాట్లాడుతున్న మీరాకుమార్

- కన్నీరుమున్నీరయిన జిల్లెల్ల బాధితులు, కుటుంబ సభ్యులు
- చలించి కంటతడిపెట్టిన మీరాకుమార్
- బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం
- అనుమతి నిరాకరణతో సిరిసిల్ల బహిరంగ సభ రద్దు
- కరీంనగర్ టు జిల్లెల్ల ఉత్కంఠ పరిణామాలు
- ముగ్గురు ఎస్పీల సారధ్యంలో వందలాది మంది పోలీసుల బందోబస్తు

8, మధ్య పేజీల్లో

ముఖం చాటేసిన వరుణుడు..

చినుకు జాడ కానరావడం లేదు... సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతన్నలు దుక్కులు దున్ని విత్తనాలు వేశారు... కాలం సగం గడిచినా సాధారణ వర్షం కూడా కురవలేదు... ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 55 శాతం పంటలు మాత్రమే సాగయ్యాయి. అన్ని మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కాగా అతి తక్కువ వర్షపాతం ధర్మారంలో నమోదయ్యింది. 23 శాతం లోటు వర్షపాతం ఉండడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ముున్ముందు వర్షాలు పడకపోతే సాగు చేసిన పంటల పరిస్థితి ఏమిటని అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. - ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6లో

- సాధారణానికి చేరుకోని వర్షపాతం
- జిల్లా అంతటా 23 శాతం లోటు
- ధర్మారం మండలంలో దుర్భిక్ష పరిస్థితి
- సాగయిన పంటలు 55 శాతమే
- ఆందోళన చెందుతున్న రైతాంగం



అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


స్వామి రెడ్డి ఫైల్

7లో

నేడు మంత్రుల పర్యటన

- జేఎన్‌టీయూలో హరితహారం
- ఖమ్మంపల్లి మానేరుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

- మంథని

3లో

వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో
ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి


మనోజ్‌మిశ్రా

- పురోగతిలో గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం
- ఆరు నెలల్లో ఉద్యోగుల నియామకాలు ప్రారంభం
- ఎన్ఎఫ్ఎల్, ఆర్ఎఫ్‌సీఎల్ సీఎండీ మనోజ్‌మిశ్రా

- గోదావరిఖని

3లో

మోసాలకు పాల్పడితే
కఠిన చర్యలు



ముఠా అరెస్టు చూపిస్తున్న సీపీ

- 'ఖని'లో రెండు ముఠాల అరెస్టు
- పాత నోట్ల మార్పిడిలో ఆరుగురు
- పంచలోహ విగ్రహాల్లో ముగ్గురు...
- రూ.35.76లక్షల రూ.500, రూ.1000 పాతనోట్లు
- రూ.40లక్షల విలువ చేసే పంచలోహ విగ్రహాలు స్వాధీనం

- గోదావరిఖని

7లో

మరిన్ని కోర్సులకు కౌన్సెలింగ్ అవకాశం కల్పించాలి

- 6 వరకు సర్టిఫికెట్ల పరిశీలన
- 1 నుంచి ఎంకాం వెబ్ ఆప్షన్స్
- పీజీసెట్ కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ వరప్రసాద్



ఇంటర్వ్యూ

శాతవాహన యూనివర్సిటీ: 'శాతవాహన యూనివర్సిటీకి పీజీ సెట్ నిర్వహణ లేకపోయినప్పటికీ ఈ సారి మొదటి సారిగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం సంతోషకరం. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు శాతవాహన యూనివర్సిటీ సొంతగా పీజీ సెట్, కౌన్సెలింగ్ నిర్వహించలేదు. 2017-18 విద్యాసంవత్సరానికి కొన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించుకునేందుకు యూనివర్సిటీలో ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం కొన్ని కోర్సులకు మాత్రమే అవ కాశం ఇచ్చారు. యూనివర్సిటీలో ఉన్న ఎకానామిక్స్ తెలుగు, ఇంగ్లీష్, సోషియాలజీ, లాంటి కోర్సులకు సంబంధించి కరీంనగర్‌లో కౌన్సెలింగ్ కేంద్రం లేదు. వాటికి కూడా ఎస్‌యూలో అవకాశం ఇస్తే బాగుంటుంది' అని కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి, ఎకానామి క్స్ విభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్ అన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో ఎన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు?

వరప్రసాద్: ఈ విద్యా సంవత్సరంలో శాతవాహన యూనివర్సిటీలో ఆరు కోర్సులకు ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాథ్స్, కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్, బాటనీ,జువాలజీ)లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులకు ఇది మంచి అవకాశం.

ఆంధ్రజ్యోతి: రోజుకు ఎంతమంది హాజరవుతున్నారు?

వరప్రసాద్: రోజుకు ఇంతమంది అని ఏమీ లేదు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఎంతమంది వచ్చినా వారందరి సర్టిఫికెట్లు పరిశీలించాల్సిందే. మొదటి రోజు 450, రెండో రోజు 650 మంది ఇలా వస్తున్నారు. రాత్రి ఏడు గంటల వరకు కూడా సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. పది మంది వరకు సిబ్బంది విధుల్లో ఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి: వీరికి సీట్లు ఎప్పుడు కేటాయిస్తారు?

వరప్రసాద్: జూలై 28 నుంచి అగస్టు 6వ తేదీ వరకు యూనివర్సిటీలో కౌన్సెలింగ్ జరుగుతుంది. అప్పటి వరకు ఎంత మంది సబ్జెక్టుపరంగా వస్తే అంత మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సిందే. ఎంకాం అభ్యర్థులు ఆగస్టు 1 నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా సీట్లను ఎంపిక చేసుకుంటారు. కౌన్సెలింగ్ పూర్తయిన వారు వెంటనే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకుంటారు. వారి మార్కులను బట్టి వారికి కాకతీయ యూనివర్సిటీ అధికారులు సీట్లను కేటాయిస్తారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో మీరు నిర్వహించే బాధ్యతలు ఏమిటి?

వరప్రసాద్: యూనివర్సిటీలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తాం. మిగతాదంతా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉంటుంది. ఇక్కడ జరిగినదంతా కాకతీయ యూనివర్సిటీకి నివేదిస్తాం. దాని ద్వారా వారు నిర్ణాయాలు తీసుకుంటారు. కళాశాలల ఎంపిక విద్యార్థులదైతే, సీట్ల కేటాయింపు కేయూ అధికారులు నిర్ణయిస్తారు.

టెక్నాలజీ

వైవిధ్యం జీమెయిల్ ఆప్షన్లు..



● అవగాహన ఉంటే... హ్యాకింగ్‌కు చెక్ ● మెళకువలు పాటిస్తే జీమెయిల్ మరింత సురక్షితం

కోరుట్ల: రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతికత కొత్త మార్పులను తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ మెయిల్స్ వాడకం ఎక్కువైపోంది. ఆఫీసులు, వ్యక్తిగతంగా అని లేకుండా... అన్ని రకాల పనులను జీమెయిల్ ద్వారా చేస్తున్నారు. పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో పనిచేసే జీమెయిల్ అకౌంట్‌ను ఇప్పటి వరకు కొంతమంది వినియోగదారులకుఅవగాహన లేకపోవడంతో కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో హ్యాకర్లు ఎప్పటికప్పుడు జీమెయిల్‌ను హ్యాక్ చేస్తున్నారు. అయి తే మెళకువలు పాటిస్తే జీమెయిల్‌ను మరింత సురక్షి తంగా వినియోగించవచ్చు.జీమెయిల్‌లో కొత్తగా వచ్చి న ఆప్షన్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

పాస్‌వర్డ్ ఎంతో కీలకం...

ప్రతీ జీమెయిల్‌కు ఒక్కో పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. ఏ ఒక్క రెండు జీమెయిల్ అకౌంట్లను ఒకే మాదిరి పాస్



వర్డ్‌లతో వినియోగించడం అసాధ్యం. అంటే ఒక అకౌంట్‌కు ఒక పాస్ట్‌వర్డ్ ఉంటుంది. కొందరు జీమెయిల్‌కు క్లిష్టమైన, మరికొందరు సులభమైన, ఇంకొందరు తమ సెల్‌ఫోన్ నంబర్లను పాస్‌వర్డ్‌లుగా సెట్ చేస్తుంటారు. ఇందులో అధిక మొత్తంలో హ్యాకింగ్ కు గురయ్యేవి సెల్‌ఫోన్ నంబర్లతో కూడిన జీమెయిల్ అకౌంట్లు మాత్రమే. పాస్‌వర్డ్‌లను కొంతమేర క్లిష్టమైన విగా ఎంపిక చేసుకోవాలి. ఎంత పెద్ద, క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకున్నప్పటికీ హ్యాకర్లు కొత్తదా రులు వెతుక్కుంటూ మరీ హ్యాకింగ్‌కు పాల్పడు తున్నా రు. అయితే కొన్ని రకాల జీమెయిల్ ఎక్స్‌టెన్షన్ సెట్టింగులు మీ మెయిల్‌కు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తాయి. వాటిపై కొంతమేర అవగాహన కలిగి ఉంటే చాలు. మీ మెయిల్ భద్రంగా ఉన్నట్లే.

మీ అకౌంట్‌ను ఎవరైనా లాగిన్ చేస్తున్నారా..?

ప్రస్తుత రోజుల్లో ఒకరి మెయిల్స్‌ను మరొకరు వినియోగిస్తుండడం సర్వసాధారణమైంది. ఇలాంటి సందర్భాల్లోనే జీమెయిల్ అకౌంట్లు తరచూ హ్యాకింగ్‌కు గురవుతుంటాయి. కాగా కొన్ని ఆప్షన్లను సెట్ చేసుకుంటే ఇలాంటి హ్యాకింగ్‌లకు గురికాకుండా బయటపడవచ్చు. మీ జీమెయిల్ అకౌంట్‌లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే మీ సెల్ నంబర్‌కు అలర్ట్ వచ్చే విధంగా సెట్ చేసుకోవచ్చు. దీంతో పాటు మన జీమెయిల్ అకౌంట్‌కు మెసేజ్ సైతంవస్తుంది. ఇందుకు జీమెయిల్‌లోని 'పాస్‌వర్డ్ అలర్ట్' ఎక్స్‌టెన్షన్‌ను ఆన్ చేసుకుంటే సరిపో తుంది. జీమెయిల్ అకౌంట్ లాగిన్ అయిన తరువాత కుడివైపున కనిపించే సెట్టింగ్ ఆప్షన్‌లో ఈ 'పాస్‌వర్డ్ అలర్ట్'ను మనం సెట్ చేసుకోవచ్చు. దీని ద్వారా మన వ్యక్తిగత జీమెయిల్ అకౌంట్ కొంతమేర సురక్షితంగా ఉంటుంది.



పంపిన మెయిల్స్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి...

సాధారణంగా మనం నిత్యం ఎన్నో మెయిల్స్ చేస్తుంటారు. అందులో ముఖ్యమైనవి కూడా ఉంటాయి. అంటే మనం పంపించిన వ్యక్తులు కాకుండా ఇతరులు చూడకూడనివి ఉంటాయి. అలాంటి మెయిల్స్ పంపే ముందు పాస్‌వర్డ్ సెట్ చేస్తే... కేవలం మనం పంపించిన వ్యక్తి మాత్రమే ఆ మెయిల్‌ను చూసుకోవచ్చు. ఇందుకు జీమెయిల్‌లోని 'సెక్యూర్ జీమెయిల్' ఆప్షన్ పని చేస్తుం. ఈ ఆప్షన్ పొందడానికి బ్రౌజర్‌లో ఇన్ స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇన్‌స్టాల్ అయిన తరు వాత కంపోజ్ బటన్ పక్కన ఒక తాళం గుర్తుతో మరో బటన్ యాడ్ అయినట్లు కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే ఎన్‌క్రిప్ట్ చేసి మెయిల్‌ను పంపేఅవకాశముంది. పంపే ముందే దానికి పాస్‌వర్డ్ సెట్ చేసి పంపిస్తాము. అవతలి వ్యక్తి ఆ పాస్‌వర్డ్‌ను చెప్పితే అక్కడి కేవలం ఆ వ్యక్తి మాత్రమే మెయిల్‌ను ఓపెన్ చేసుకునే అవకాశముంది. దీంతో ఇతరులు ఆ మెయిల్స్‌ను చూసే అవకాశం లేకుండా ఉంటుంది.

మీరు మెయిల్ చూశారా..? లేదా ..?

మీకు వచ్చిన మెయిల్స్‌ను మీరు ఎప్పుడు చూశారు..? అనే విషయాన్ని దాన్ని పంపించిన వారు తెలుసుకోవచ్చు. వాళ్ల మెయిల్ ఐడీలకు ట్రాకర్‌ను జోడించుకుంటే ఇది సులభమవుతుంది. అంటే మెయిల్‌లను ఓపెన్ చేయగానేదాన్ని పంపిన వారికి ఆటోమెటిక్‌గా సందేశం వెలుతుంది. మొబైల్స్‌లో మెసేజ్ పంపితే ఎలా డెలివరీ ఆప్షన్ చూపిస్తుం దో.. అదే మాదిరిగా మెయిల్ ట్రాకర్ ద్వారా ఇక్కడ చూపిస్తుంది. ఇందుకు మెయిల్ సెట్టింగ్స్ లోని 'అగ్లి ఈ మెయిల్' ఎక్స్‌టెన్షన్‌ను సెట్ చేసుకుంటే సరిపోతుంది.

వెబ్‌సైట్లను నమ్మొచ్చా లేదా..?

నిత్యం వినియోగించే జీమెయిల్‌కు వందల రకాలకు చెందిన మెయిల్స్ వస్తుంటాయి. అయితే ఇందులో కొన్ని థర్డ్‌పార్టీకి చెందిన మెయిల్స్ ఉంటాయి. మరి కొన్ని హ్యాకర్లు పంపించే మెయిల్స్ ఉంటాయి. ఇందులో కొన్ని మెయిల్స్‌ను క్లిక్ చేస్తే హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశాలున్నాయి. మరి అలాంటి మెసేజ్‌లను గుర్తు పట్టడానికి జీమెయిల్‌లో ఒక ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. 'వెబ్ ఆఫ్ ట్రస్ట్' అనే ఆప్షన్ ద్వారా వచ్చే మెయిల్స్‌లో వెబ్‌సైట్‌లను ఫిల్టర్ చేస్తుంది. ఒక్కో మెయిల్‌కు ఒక్కో రేటింగ్ చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో రేటింగ్ వచ్చిన మెయిల్స్ సురక్షితమైనవి, తక్కువ రేటింగ్ వచ్చిన మెయిల్స్ అంత సురక్షితం కానివని అర్థం. ఈ ఆప్షన్ ద్వారా ఇతర మెయిల్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చు.

మెయిల్స్‌ను ఫిల్టర్ చేస్తుంది...

ఓపెన్ చేయకుండానే మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో 'జీమెయిల్ సెండర్ ఐకాన్స్' అను ఎక్స్‌టెన్షన్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తరువాత మీ ఖాతాలోని ప్రతీ మెయిల్ ముందు సంబంధించిన థంబ్‌మెయిల్‌ను డిస్‌ప్లే చేసుకుంటుంది. థంబ్‌మెయిల్‌లో అది ఏ రకమైన మెసేజో ఇట్టే అర్థమైపోతుంది.




మెసేజ్‌లను ఫిల్టర్ చేస్తున్న ఆప్షన్

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

ఉద్యోగులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఎండీ అబూబాకర్,
ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి, జగిత్యాల

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఇలాంటి బోర్డు ఉంటే ఉద్యోగులు నెలవారీ కొంత సొమ్ము దానిలో పొదుపు చేసుకుని ఎప్పుడు అవసరమైతే అప్పుడు సులువుగా తీసుకుని వాడటానికి వీలుంటుంది. ప్రస్తుతం ఉద్యోగుల సంక్షేమ నిధి ఉన్నా దాని నుంచి ఉద్యోగులకు రుణాలు చాలా స్వల్ప మొత్తాలు కొందరికి మాత్రమే లభిస్తున్నాయి. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి. జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాల్లో అద్దె భత్యం 20 శాతం ఇవ్వాలి.



ఉద్యోగి వాయిస్

నేడు మంత్రుల పర్యటన

మంథని: డివిజన్‌లో రాష్ట్ర మంత్రులు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ సలహాదారుడు జి. వివేకనంద, ఎంపీ బాల్క సుమన్, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంగళవారం పర్యటించనున్నట్లు ఎంపీపీ ఏగోలపు కమల, టీఆర్ఎస్ నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10గంటలకు రామగిరి మండలం సెంటినరి కాలనీలోని జేఎన్‌టియూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి మంథని మండలంలో నిర్వహించే హరితహారంలో కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి మానేరుపై చేపట్టనున్న వంతెన నిర్మాణ శంకుస్థాపన పనులు చేస్తారని వారు తెలిపారు. మంత్రుల పర్యటన విజయవంతం కోసం ఎమ్మెల్యే పుట్ట మధు అధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్, సింగిల్‌విండో చైర్మన్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

డబుల్‌బెడ్‌రూం అక్రమాలపై నిగ్గు తేల్చాలి

● బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రదీప్‌కుమార్



ఎంపీడీఓ శ్రీనివాస్‌ను అడుగుతున్న నాయకులు

జూలపల్లి: మండల కేంద్రంలో చేపట్టిన డబుల్ బెడ్‌రూంలలో జరిగిన అక్రమాలపై నిజం తేల్చకుంటే నిరాహార దీక్షలకు దిగుతామని బీజేవైఎం రాష్ట్ర నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్ అధికారులను డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ 14న మండల కేంద్రంలోని గ్రామసభలో డబుల్ ఇండ్లపై అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చేశారు. అక్రమాలు జరిగాయని నిలదీశారు. దీంతో ఎంపీడీఓ స్పందించి పునర్విచారణ చేసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. కాని నేటికి విచారణ ఏమైందని ప్రశ్నించారు. కాగా సోమవారం నాయకులు బాధితులతో కలిసి మరోసారి ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. న్యాయం చేయాలని వారు కోరారు. ఇందులో బీజేవైఎం రాష్ట్ర నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్, బీసీ పద్మశాలి యువజన సంఘం జిల్లా నాయకులు మెరుగు రమేష్, సంగసాని వెంకట్‌రెడ్డి, కొల్లూరి స్వామి, కటకం నర్సయ్య, కొండ మల్లేశం, రాజేశ్వరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

2018 సెప్టెంబర్‌లో

ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి

● పురోగతిలో గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం

● ఆరు నెలల్లో ఉద్యోగుల నియామకాలు ప్రారంభం

● ఎన్ఎఫ్ఎల్, ఆర్ఎఫ్‌సీఎల్ సీఎండీ మనోజ్‌మిశ్రా



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ మనోజ్‌మిశ్రా, అధికారులు

గోదావరిఖని: రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 2018 సెప్టెంబర్ 25వ తేది నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తామని నేషనల్ ఫెర్టిలైజర్స్, ఆర్ఎఫ్‌సీఎల్ చైర్మన్ మనోజ్ మిశ్రా తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణ పనుల పర్యవేక్షణకు రామగుండానికి వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018 సెప్టెంబర్ 25న జీరో డేట్‌గా నిర్ణయించుకున్నామని, అప్పటి వరకు నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. మల్లవరం నుంచి జీఎఫ్‌సీఎల్ సంస్థ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టిందని, ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణం పూర్తయ్యేనాటికి గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణానికి ఎలాంటి ఆర్థిక వనరుల కొరత లేదని, జాతీయ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఒప్పందం జరిగిందన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్‌కు సంబంధించి యూరియా, అమ్మోనియా టెక్నాలజీ టెండర్లను మరో రెండు నెలల్లో ఖరారు చేస్తామని మనోజ్ మిశ్రా తెలిపారు. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సీఎల్‌లో నేషనల్ ఫెర్టిలైజర్స్, ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్, ఎఫ్‌సీఐ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామిగా ఉన్నాయని, మిగిలిన 26శాతం వాటా విషయంలో డెన్మార్క్‌కు చెందిన హాల్దర్ టాప్, జీఎస్‌పీఎల్ ఇండియా ట్రాన్స్‌కో లిమిటెడ్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయన్నారు. త్వరలోనే హాల్దర్ టాప్ బృందం త్వరలోనే రామగుండంలో పర్యటించనున్నదని మిశ్రా తెలిపారు. మిగిలిన వాటా కోసం భాగస్వామ్యులు దొరికినా, దొరకకున్నా ప్రధాన వాటాదారులైన ఎన్ఎఫ్ఎల్, ఈఐఎల్‌లు మిగిలిన వాటాను భరిస్తాయని చైర్మన్ తెలిపారు. ఉద్యోగుల నియామక ప్రక్రియను ఆరు నెలల్లో ప్రారంభిస్తామని, 450మంది పర్మినెంట్ ఉద్యోగులు, అధికారులు ఉంటారన్నారు. సంస్థలోని అన్నీ విభాగాల నిర్వహణను అవుట్ సోర్సింగ్‌కు అప్పగిస్తామని తెలిపారు. అలాగే యూరియా విక్రయానికి ఏజెంట్ల నియామకానికి కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మిశ్రా తెలిపారు. విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్(టెక్నికల్) డీజీ అహూజ, ఆర్ఎఫ్‌సీఎల్ సీఈఓ వివేక్ మల్హోత్ర పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు

రామగుండం సాంఘిక సంక్షేమ పాఠశాల

● చిన్నారులకు బస్‌పాస్ పంపిణీలో కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



విద్యార్థులకు బస్‌పాస్ అందజేస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

అంతర్గాం: రామగుండం ప్రభుత్వ గురుకుల సాంఘీక సంక్షేమ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యలో ముందు వరుసలో ఉండడం గర్వించదగినదని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులు ఉచిత బస్‌పాస్‌లను అందించేందుకు కృషి చేసిన శంకర్‌ను కలెక్టర్ అభినందించారు. గురుకుల పాఠశాలకు 20 కంప్యూటర్లను అందిస్తానని కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ షమీమ్‌సుల్తానాహైమద్‌బాబు, న్యాయవాది మల్లేశం, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తెయ్యగౌడ్, మడ్డి వెంకటేశ్ గౌడ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ లలిత, కార్పొరేటర్ మారుతి, ఆర్‌టీసీ డిపో మేనేజర్ రవీందర్, రాజయ్య, కిట్టు పాల్గొన్నారు.

సిరిసిల్ల సభకు వెళ్లకుండా కాంగ్రెస్ నేతల అరెస్టు



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లాలో దళితులపై పోలీసుల అమానుష చర్యను నిరసిస్తూ సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తరలి వెళ్లకుండా ఎక్కడికక్కడే వారిని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లాలోని గోదావరిఖని, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, రామగుండం మండలాల నుంచి బహిరంగ సభకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను నిలిపివేసి స్టేషన్లకు తరలించారు. ముఖ్య నాయకులను మాత్రం ఒక రోజు ముందుగానే రాత్రిపూట అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభకు ప్రభుత్వ అనుమతి లేదని ఆ కారణంగానే సభకు వెళ్లనీయకుండా పోలీసులు నిలువరించారు. టీపీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య ఫోన్‌లో మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా బహిరంగసభ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం ప్రభుత్వ తీరుకు అద్దం పడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుయ్యబట్టారు. తాము బహిరంగ సభ నిర్వహిస్తే ప్రభుత్వానికి ఎందుకంత భయమని అంటున్నారు. దళితులపై దాడులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, రాబోయే కాలంలో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని పార్టీ నాయకులు అన్నారు.

నేడు సుల్తానాబాద్‌కు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: ఈనెల 1న సుల్తానాబాద్ మండల కేంద్రంలో నిర్వహించనున్న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనసభ పక్ష ఉపనేత డాక్టర్ లక్ష్మణ్ హాజరుకానున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య హాజరవుతున్నారని తెలిపారు.

బ్రాహ్మణపల్లి సర్పంచ్
రాజీనామా ఆమోదం

పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కాంపెల్లి రఘు తన పదవికి రాజీనామా చేశాడు. సోమవారం ఆయన రాజీనామా లేఖను జిల్లా పంచాయతీ అధికారి సుదర్శన్‌కు అందజేయడంతో ఆమోదించారు. రఘు సబ్‌స్టేషన్‌లో అవుట్‌సోర్సింగ్‌పై ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాబితాలో రఘుపేరు ఉండటంతో ఆయన సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు.

రిటైర్డ్ కార్మికులకు ఉచిత వైద్యం అందించాలి

లక్ష్మీనగర్: వివిధ ప్రభుత్వ రంగ సంస్థలో పని చేసి పద వీవిరమణ పొందిన కార్మికులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని సీఐటీయూ కార్యాలయంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నాయకులు మాట్లాడారు. కనీస పెన్షన్ 10వేలకు తగ్గకుండా కరువుభత్యంతో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు నెరువట్ల నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జీ వెంకటి, కే ఓదెలు, కే లక్ష్మయ్య, కే ప్రభాకర్, ఎం రాజయ్య, ఎం ఎల్లయ్య, వీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికి నల్లా కనెక్షన్ల కోసం సర్వే



భాస్కర్‌రావు నగర్‌లో సర్వే చేస్తున్న ఎల్‌అండ్‌టీ సిబ్బంది

యైటింక్లయిన్‌కాలనీ: ఇంటింటికి నల్లా కనెక్షన్ల కోసం సోమవారం 40వడివిజన్‌లో ప్రజారోగ్య శాఖ సర్వే నిర్వహించింది. డివిజన్ పరిధిలోని తారకరామ నగర్, భాస్కర్‌రావు నగర్‌లో సర్వే నిర్వహించారు. అమృత్ పథకం కింద కార్పొరేషన్‌లో ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇవ్వడంలో భాగంగా డివిజన్ పరిధిలో సర్వే నిర్వహించినట్టు, ఆరునెలల్లో డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు ఇచ్చేలా పనులు చేపట్టనున్నట్టు కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్ తెలిపారు. ఈ సర్వేలో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతోపాటు కార్పొరేటర్ స్టాలిన్, సానిటరీ సూపర్ వైజర్ రవిగౌడ్‌లు పాల్గొన్నారు.

నేరెళ్లకు తరలిన కాలనీ కాంగ్రెస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: నేరెళ్ళ బాధితులకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సభకు సోమవారం కాలనీకి పలువురు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళారు. పోలీసుల అరాచకానికి నిరసనగా తలపెట్టిన కార్యక్రమానికి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, సర్పంచ్ చాట్ల సదానందం, రేశవేని కేశవులు, రాజశేఖర్, వంశీలు ఉన్నారు.

విద్యార్థులకు సోలార్‌ల్యాంప్‌ల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ 39వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఎన్‌టీపీసీ సీఎస్‌ఆర్ ద్వారా మంజూరుచేసిన సోలార్‌ల్యాంప్‌లను కార్పొరేటర్ రవినాయక్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామస్వామి, సంజీవయ్య, సారయ్య, టీఆర్‌ఎస్ నాయకులు గొడిశెల మోహన్, మీసాల వేణు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దోపిడీ దొంగ

కాగజ్‌నగర్: వివిధ దోపిడీలు దొంగతనాలుకు పాల్పడిన కేసుల్లో ఒకరిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐ నాగేందర్ గౌడ్ తెలిపారు. రామగుండానికి చెందిన కొయ్యడ పోశం వివిధ దొంగతనాలు, దోపిడి కేసుల్లో కీలకపాత్ర ఉన్నట్టు వివరించారు. కొన్ని సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నట్టు తెలిపారు. కాగజ్‌నగర్‌లో అనుమానస్పదంగా తిరుగుతుండటంతో విచారించటంతో గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నట్టు తెలిపారు. ఈమేరకు తహసీల్దార్ రాంమోహన్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్టు సీఐ తెలిపారు. మిగితా కేసుల విషయంలో కూడా వాకాబు చేస్తున్నట్టు తెలిపారు.

ఓసీపీ-1లో హరితహారం

యైటింక్లయిన్‌కాలనీ: హరితహారంలో భాగంగా ఓసీపీ-1 డంప్‌యార్డ్‌పై మొక్కలు నాటే కార్యక్రమాన్ని జీఎం రాజేందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. పీఓ శ్రీనివాసరావుతో కలసి కొన్ని మొక్కలు నాటిన జీఎం మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు సింగరేణి చేస్తున్న కృషిని ప్రభుత్వాలు గుర్తించాయని, భవిష్యత్తులో కొత్త గనుల అనుమతుల మంజూరుకు దారిసుగమం అవుతుందని తెలిపారు. భవిష్యత్తు తరా ల కోసం సింగరేణి కార్మిక కుటుంబాలు విధిగా మొక్కలు నాటాల్సిన అవసరాన్ని గుర్తించాలని జీఎం రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీపతిగౌడ్, పీఈ కిషన్, సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ, వెల్ఫేర్ అధికారి సునీల్‌ప్రసాద్, టీబీజీకేఎస్ పిట్‌సెక్రెటరీ కొలిపాక మురళితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

అర్హతలేని వారికి పర్మనెంట్.. అర్హత ఉన్న వారికి పనిష్‌మెంట్

- టీఎస్ జెన్‌కో బీ థర్మల్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన
- మెయిన్ ద్వారం ఎక్కి ఆత్మహత్యాయత్నం
- ఎస్‌ఈ హామీతో సద్దుమణిగిన ఆందోళన





కాంట్రాక్టు కార్మికులతో మాట్లాడుతున్న ఎస్‌ఈ విజేందర్, ఉద్యోగులను అడ్డుకుంటున్నకాంట్రాక్టు కార్మికులు

అంతర్గాం: పదేళ్లకుపైగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం అధికారిక ఉత్తర్వులతో అంతటా సంబరాలు జరుగుతుంటే టీఎస్ జెన్‌కో రామగుండం 62.5మెగావాట్ల బీ థర్మల్ కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ జాబితాలో జరిగిన అధికారుల పొరపాట్లు వారి ఆశలు ఆవిరి చేశాయి. దీంతో అర్హత లేని వారి పేర్లు పర్మనెంట్ జాబితాలో రావడం, 30ఏళ్ల నుంచి చాలీచాలని జీతాలతో వయసు ఉడిగిన కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ కొలువు దక్కక పోవడంతో భగ్గుమన్నారు. బాధిత కార్మికులంతా బీథర్మల్ అధికారులపై కన్నెర్ర చేసి ఆందోళనకు దిగి వారి ఆవేశం, ఆక్రోశాన్ని వెల్లగక్కారు. సోమవారం బీ థర్మల్ ప్రధాన ద్వారం వద్దబైఠాయించి అధికారులను ప్లాంట్ లోకి వెళ్లకుండా అడ్డుకుని ఆందోళనకు దిగారు. ఫలితంగా ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులు పనిచేసే సెక్షన్లలో పనులు నడవని పరిస్థితి ఎదురైంది.

బీ థర్మల్‌లో కాంట్రాక్టు కార్మికులు

రామగుండం టీఎస్ జెన్‌కో బీ థర్మల్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి కీలకంగా భావించే మెకానికల్, ఎలక్ట్రికల్, కోల్ ప్లాంట్ ఆపరేసన్, కోల్ అండ్ యాష్ ప్లాంట్ మెయింటనెన్స్ మిల్స్, హెచ్‌పీ యార్డులలో పని చేసే కాంట్రాక్టు కార్మికులు 153మంది జాబితాను పర్మనెంట్ కోసం అధికారులు విద్యుత్‌సౌదాకు పంపారు. 48మందితో కూడిన పర్మనెంట్ జాబితాను విద్యుత్ సౌద నుంచి బీ థర్మల్ ఎస్‌ఈ విజేందర్‌కు అధికారికంగా ఆదివారం అందడంతో వారికి పోస్టింగ్ ఆర్డర్ అందజేశారు. మిగతా వారికి పర్మినెంట్ జాబితాలో చోటు దక్కకపోవడంతో బాధిత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్రమబద్ధీకరణ పద్ధతి

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసుకునేందుకు టీఎస్ జెన్‌కో విద్యుత్ సౌద నిబంధనల ప్రకారం రోజుకు ఎనిమిది గంటలతో 365 రోజులు పని చేసే కార్మికులు మాత్రమే అర్హులు. ఈపీఎఫ్ ఖాతా, గేట్ పాస్, పని చేసిన కాంట్రాక్టర్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం ఉండాలి. అయితే చాలా మంది పేర్లు నమోదు కాక పోవడంతో కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం జరిగినట్టు పర్మనెంట్ ఉత్తర్వుల అనంతరం వెలుగులోకి వచ్చింది. అధికారుల తప్పిదం చేశారనేందుకు కేశోరాం సిమెంట్ కంపెనీకి బీ థర్మల్ నుంచి బూడిదను తరలించే కాంట్రాక్టర్ వద్ద పని చేసే కాంట్రాక్టు కార్మికుడితోపాటు కోల్ ప్లాంట్‌లో కేవలం ఆరు నెలల నుంచి పని చేస్తున్న ముగ్గురికి పర్మినెంట్ జాబితాలో పేర్లు అర్డర్ రావడం, 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులకు పర్మినెంట్ జాబితాలో పేర్లు లేకపోవడంతో అధికారుల తప్పిదాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది.

న్యాయం చేయాలంటూ ఆందోళన

30ఏళ్ల నుంచి చాలా చాలని జీతాలతో పర్మినెంట్ అవుతుందనే ఆశతో బీ థర్మల్ ప్లాంట్ బాయిలర్ల వేడితో కరిగిపోతూ, బొగ్గు దూళిలో మసిబారిన జీవితాలతో దినదినగండంగా బతుకులు వెళ్లదీస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా సోమవారం బీ థర్మల్ మెయిన్ గేట్ వద్ద ఆందోళకు దిగి బీ థర్మల్ అధికారుల తప్పుడు పద్దతులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్లాంట్‌లోకి వెళ్లకుండా అధికారులను అడ్డుకున్నారు. పనులను స్తంభింప చేశారు. అంతేకాకుండా 160రోజులు నిరంతరంగా విద్యుత్ ప్లాంట్ నడిచిన సందర్భంగా సంబరాలు జరిపేందుకు విద్యుత్ సౌద నుంచి వచ్చిన టీఎస్ జెన్‌కో సీఈ నారాయణను అడ్డుకునే ప్రయత్నం చేయగా గెస్ట్‌హౌస్ వద్దకు వెళ్లారు. ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గెస్ట్‌హౌస్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగడంతో సీఈ నారాయణ జరిగిన పొరపాట్లపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, సీఎండీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వెనక్కి తగ్గారు.

సంతృప్తి చెందక ద్వారంపైకి ఎక్కిన కార్మికులు

సీఈ నారాయణ ఇచ్చిన హామికి సంతృప్తి చెందని కాంట్రాక్టు కార్మికులు వెంకటస్వామి, ప్రశాంత్ బీ థర్మల్ ముఖ ద్వారంపైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటామని ప్రకటించడంతో కలకలం సృష్టించింది. వారికి మద్దతుగా బాధిత కార్మికులు ఎస్‌ఈ విజేందర్ రావాలని, మా ఉద్యోగాలు మాకు కావాలని అని నినాదాలు చేయడంతో బీ థర్మల్ ముందు ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. దీంతో ఎస్‌ఈ విజేందర్‌రెడ్డి, ముఖద్వారాం వద్దకు చేరుకుని వారిని సముదాయించి విద్యుత్ సౌద డైరెక్టర్ సత్యానంద్‌కు సెల్‌ఫోన్‌లో స్పీకర్ ద్వారా వినిపిస్తూ పరిస్థితిని వివరించారు. డైరెక్టర్ సత్యానంద్‌తో 1104 యూనియన్ నాయకులు ఎండీ సలీం మాట్లాడుతూ తొలుత పంపిన కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. రాతపూర్వకంగా ఎస్‌ఈ ద్వారా విద్యుత్‌సౌదకు పంపిస్తే సీఎండీ ప్రభాకర్‌రావు దృష్టికి తీసుకెళతామని, అందరికి న్యాయం జరిగే చూస్తామని హామి ఇవ్వడంతో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన విరమించారు. అర్హత లేని వారికి పర్మినెంట్ వ్యవహారంపై ఎస్‌ఈ విజేందర్‌కు బాధిత కార్మికులు ఫిర్యాదు పత్రం అందజేశారు. విద్యుత్ సౌద నుంచి తదుపరి నిర్ణయం వచ్చే వరకు ఇదే ఉత్కంఠ కొనసాగే అవకాశం ఉంది.

మనో చైతన్యకు సీపీ 10వేల విరాళం



సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్‌కు వినతి పత్రం అందజేస్తున్న మనో చైతన్య నిర్వాహకుడు

కళ్యాణ్‌నగర్: పునరావాసం కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బంది అధికారుల వేతనాల నుంచి జమ చేసిన 10వేల రూపాయలను మనో చైతన్య కేంద్రానికి సోమవారం రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ అందజేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎవరైనా పేదవారు, ఆర్థికంగా చితికిపోయినవారికి ఈ ఆర్థిక సహాయం అందించనున్నట్టు చెప్పారు. గతంలో ఈ నిధిలో నుంచి క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలకు రూ.50వేల ఆర్థిక సహాయం అందించినట్టు, మనో చైతన్యకు రూ.10వేలు అందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ విజేందర్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, సీఐ గజ్జి కృష్ణ, మనో చైతన్య నిర్వాహకుడు కృష్ణకుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

కమాన్‌పూర్ : పారిశుధ్యం, తాగు నీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రాజు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి కార్యదర్శి రెండు రోజులకు ఒకసారి ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారిశుధ్యం, తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. ఇంటి, నల్లా పన్నులను సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉద్యమంలో విద్యార్థుల పాత్ర కీలకం



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కమాన్‌పూర్ : తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం గుండారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని, బంగారు తెలంగాణ సాధనలో ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, వైస్‌ఎంపీపీ కొట్టె భూమయ్య, ఇనగంటి రామారావ్, ఇంథియాజ్, దామెర సంపత్, పెద్దపల్లి శ్యాం, దండె ప్రదీప్, వెంకటేష్, దివిటి వినయ్ ఉన్నారు.

మంథని సర్పంచ్‌కు తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన వాహనం

మంథని: మంథని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఎమ్మెల్యే సతీమణి పుట్ట శైలజకు ఆదివారం అర్ధరాత్రి భారీ ప్రమాదం తప్పింది. వరంగల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై మంథనికి వస్తుండగా భూపాలపల్లి జిల్లా బొగ్గుల వాగు బ్రిడ్జి వద్ద వారు ప్రయాణిస్తున్న టీఎస్ 02ఈసీ 1111 నంబర్ గల వాహనాన్ని వెనుక వైపు నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వాహనం రెండు పల్టీలు కొట్టింది. సీటు బెల్టు ధరించడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వాహనం పూర్తిగా దెబ్బతింది. ప్రమాద విషయం తెలుసుకున్న నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, అధికారులు, సోమవారం ఆమెను పరామర్శించారు.

హరితహారంపై సమీక్ష సమావేశం

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఏ డివిజన్‌లలో మంగళవారం నిర్వహించే హరితహారంలో భాగంగా ఏర్పాట్లపై సౌమవారం జీఎం కాన్ఫరెన్స్‌హాల్ ఆర్జీ-3 జీఎం రాజేందర్ రెడ్డి, ఏపిఏ జీఎం వీరారెడ్డిలు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హరితహరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్‌వోటూజీఎం పి. శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారులు వీరాస్వామి, శ్రీనివాస్‌రావు, శివకుమార్, ఎజీఎం టివిరావు, అదికారులు పాల్గొన్నారు.

రెండు గ్రామాలకు కార్యదర్శుల నియామకం

కమాన్‌పూర్ : మండలంలోని గుండారం, జూలపల్లి గ్రామాలకు నూతనంగా కార్యదర్శులు నియమించగా సోమవారం విదుల్లో చేరినట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. ఈనెల 22న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇన్‌చార్జ్‌ల పాలనతో కుంటుపడుతున్న గ్రామాల అభివృద్ధి అనే కథనానికి అధికారులు స్పందించారు. జూలపల్లి గ్రామానికి ఎలిగేడు మండలం నుంచి రాంమోహన్, గుండారం గ్రామానికి ఓదెల మండలం నుంచి రత్నమాల విధుల్లో చేరారు.

సమష్టి కృషితోనే ఉత్పత్తి సాధన

రామగిరి: సమష్టి కృషితోనే భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించగలమని ఆర్జీ-3 జీఎం రాజేందర్‌రెడ్డి అన్నారు ఆర్జీ-3, ఏపిఏ డివిజన్‌లకు సంబంధించి జూలైలో సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను సోమవారం వెల్లడించారు. కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్జీ-3 డివిజన్‌లో నిర్ధేశించిన 4 లక్షల టన్నులకుగాను 55 లక్షలు సాధించి 140 శాతంలో నిలిచాయన్నారు. ఏపీఏ డివిజన్‌లో 17 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించగలిగామన్నారు. సమావేశంలో ఏపిఏ జీఎం వీరారెడ్డి, వీరాస్వామి పాల్గొన్నారు.

మందుబాబుల అడ్డాగా జీపీ కాంప్లెక్స్


టాప్ పై పగుల గొట్టిన సీసాలు

మంథని: గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ మందుబాబులకు అడ్డాగా మారింది. సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కాంప్లెక్స్ పై భాగంలో మద్యం సేవిస్తున్నారు. ప్రధాన చౌరస్తా, బస్టాండ్, వ్యాపార కూడళ్ళకు ఆనుకొని ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో మంచి అడ్డాగా మారింది. స్థానికులతో పాటు వివిధ పనుల నిమిత్తం పలు గ్రామాల నుంచి వచ్చే వారు ఇక్కడే మద్యం సేవిస్తున్నారు. కాంప్లెక్స్ పైకి వెళ్ళటానికి మధ్యలో రెండు చోట్ల మెట్లు ఉండటం, పైన ఎలాంటి షాపులు లేవు. అతిగా మద్యం సేవించి మాటామాటా పెరిగి ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.

ఖాళీ సీసాలను కిందకు విసరడం, అక్కడే పగుల గొట్టడం చేస్తున్నారు. కింద పడ్డ సీసా లు పగిలి రోడ్డు పై సంచరించే వారి కాళ్ళకు గుచ్చుకొంటున్నాయి. ఒక్కొసారి కింద నడిచే వారిపై వాటర్ బాటిళ్ళు, కవర్లు పడుతుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు. మందుబాబుల ఆగడాలతో ప్రజలు, షాపింగ్ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చేసే యజమానులు ఇక్కట్లకు గురవుతున్నారు.

అధికారులు చర్య తీసుకోవాలి

లింగం శంకర్, మంథని



ప్రధాన రహదారి పక్క ఉన్న జీపీ కాంప్లెక్స్ పైన జోరుగా సాగుతున్న మద్యం సిట్టింగ్‌లను పోలీస్, ఎక్సైజ్, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. తాగుబోతుల ఆకతాయి చేష్టల వల్ల సాధారణ ప్రజలు, షాపుల యజమానులు ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రధాన చౌరస్తా సమీపంలో జరుగుతున్న ఈ తంతుపై గతంలో అడపడ దడపగా దాడులు జరిగిన పరిస్థితి అలాగే కొనసాగుతోంది. అధికారులు స్పందించి సిట్టంగ్‌లు జరగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి.

మెట్లు మూసి వేయాలి

గడ్డం సతీష్. మంథని



మద్యం సేవించడానికి కాంప్లెక్స్‌పైకి వెళ్ళకుండా మెట్లను మూసి వేయాలి. కాంప్లెక్స్ పైకి వెళ్ళే అవసరం ఎవరికి లేదు. అయినా చాలా సంవత్సరాలుగా ఈ మెట్ల దారిని మూయడం లేదు. దారి ఉండటంతో మద్యం ప్రియులుపై బాగానికి వెళ్ళి తాగుతున్నారు. తాగిన మైకంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాగుబోతుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

కమాన్‌పూర్ : చలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్లకుండ సోమవారం తెల్లవారుజామున కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావ్, ఎంపీటీసీ తిరుపతిగౌడ్, గుండారం మాజీ సర్పంచ్ అడ్వాల చంద్రయ్య, నాయకులు జెమినిగౌడ్, కోల నర్సాగౌడ్, మహేష్ గౌడ్, మల్లయ్య ఉన్నారు.


కమాన్‌పూర్ స్టేషన్‌లో ఉన్న నాయకులు

ముత్తారంలో ...

ముత్తారం: సిరిసిల్ల జిల్లా బహిరంగ సభకు వెళుతున్న మండల కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ చుంచు రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న కాంగ్రెస్ నాయకులను మద్యాహ్నం తరువాత వదిలి పెట్టారు.

మంథనిలో..

మంథని రూరల్: మంథని నుంచి సిరిసిల్ల వెళుతున్న కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ ఉపెందర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాయకులు శ్రీనివాస్, శివ, కిరణ్, క్రాంతి, నాగరాజు, బానయ్య, తిరుపతి, శేఖర్, శంకర్, శ్రీకాంత్‌లను అదుపులోకి తీసుకొని పోలిస్ స్టేషన్‌కు తరలించారు.

రామగిరిలో...

రామగిరి: నేరేళ్ళకు తరలి వెళ్తున్న మండల కాంగ్రెస్‌పార్టీ శ్రేణులను సోమవారం రామగిరి ఎస్ఐ శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నాయకుల్లో వనం రాంచందర్‌రావు, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, సంతోష్, శంకర్‌లతోపాటు మహదేవ్‌పూర్, కాటారం చెందిన సుమారు 30 మంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం కృషి


ప్రహారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మంథని రూరల్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు మంథని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. మండలంలోని కాకర్లపల్లి, విలోచవరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహారి నిర్మాణాల పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలన్నారు. నైపుణ్యం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండడం వలన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎగోలపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ మూల సరోజన పురుషోత్తంరెడ్డి, ఆకుల కిరణ్, ఎత్తటి అనంతరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు పాల్గొన్నారు. కాకర్లపల్లికి చెందిన నిర్మలకు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా కుట్టుమిషన్‌ను ఎమ్మెల్యే అందజేశారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

మంథని రూరల్: మండలంలోని వెంకటపూర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం సాయంత్రం హారితహారంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బండ లతరవి, ఐలి సత్యనారాయణ, ఎంపీపీ ఎగోలపు కమళ, ఎంపీటీసీలు శ్రీరాంబట్ల సంతోషిని, స్వర్ణలతలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



వ్యాధుల నివారణకు టీకాలు వేయించాలి

డాక్టర్ బి.ప్రకాష్, ఏడీ, పశుసంవర్ధకశాఖ

వర్షాకాలంలో పశువులకు ఎలాంటి వ్యాధులు వస్తాయి..?

వర్షాకాలంలో గొర్రెల్లో దోమకాటు వల్ల మూతివాపు, బురదలో నడవటం వలన పుట్‌రాట్ వ్యాధులు వస్తాయి. గేదెలు, ఆవుల్లో బ్యాక్టీరియా కారణంగా గుండె జబ్బు, వైరస్ వలన గాలికుంట్లు వ్యాధులు సంభవిస్తుంటాయి.

వ్యాధుల నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు..?

గాలికుంట్లు, గుండెవాపు వ్యాధుల నివారణకు ఉచితంగా టీకాలు వేస్తున్నాం. గొర్రెల్లో మూతివాపు నివారణకు అంబలి తాగిస్తూ మందులు వాడాలని సూచిస్తున్నాం. వ్యాధుల నివారణకు మందులు, టీకాలు ఇస్తూ వైద్య సేవలందిస్తున్నాం.

ఆసుపత్రిలో మందులు, సిబ్బంది ఉన్నారా..?

పశువుల్లో వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు ప్రభుత్వం సరఫరా చేసిన అన్ని రకాల మందులు, సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రైతుల కోరిక మేరకు గ్రామానికి వెళ్ళి సేవలందిస్తాం. ఆసుపత్రిలో కాంపౌండర్ పోస్టు ఖాళీగా ఉంది.

\- మంథని

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

గోదావరిఖని	99854 11290	కళ్యాణ్‌నగర్	9985466605
కోల్‌సిటీ	97046 78933	జ్యోతినగర్	98662 89001
కోల్‌సిటీటౌన్	98495 33246	అంతర్గాం	94902 96195
లక్ష్మీనగర్	93466 08052	పాలకుర్తి	90003 43990
		యైటింక్లయిన్‌కాలనీ	88011 36441

ఆంధ్రజ్యోతి గోదావరిఖని

5

మంగళవారం 1 ఆగస్టు 2017

సభకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కోల్‌సిటీ: సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు వెళుతున్న ఆ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. సభకు ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో సిరిసిల్లకు వెళుతున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం స్థానిక తిలక్‌నగర్ నుంచి వెళుతున్న పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ఎండీ ముస్తాఫా, ఎంచర్ల మహేష్, వీ నవీన్‌కుమార్, పీక అరుణ్‌లను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు

అంతర్గాంలో..

అంతర్గాం: నేరెళ్లకు వెళుతున్న కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులను సోమవారం తెల్లవారు జామున ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి సత్తెయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మల రాజేంద్రప్రసాద్‌తోపాటు 15మందిని అంతర్గాం పోలీస్‌స్టేషన్‌లో నిర్భంధించారు. కాగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదునూరి హరిప్రసాద్ తీవ్రంగా ఖండించారు.

బసంత్‌నగర్‌లో..

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు జంగిలి పర్వతాలు, ఒడుసుల ఎల్లయ్య, జంగిలి సంపత్‌కుమార్, కాంపెల్లి చంద్రశేఖర్‌లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. సిరిసిల్లాలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు వెళుతున్నారని నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించిన సీపీ

కోల్‌సిటీ: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులపై పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించి చట్టపరంగా తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. వారికి సాంత్వన చేకూర్చే ప్రయత్నాలతో పోలీసు వ్యవస్థకు ఖ్యాతి వస్తుందన్నారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఏయే పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి వచ్చారో, సమస్య త్వరగా పరిష్కారమయ్యే అధికారికి కలవాలని సూచించారు.

పాలకుర్తిలో మొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న జాగృతి నాయకులు

పాలకుర్తి: మండల కేంద్రంలో సోమవారం జాగృతి యువసేన ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు కుటుంబ సభ్యుల్లా వాటిని చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి మండల నాయకుడు అరవింద్, చిప్ప సునిత, జ్యోతి, మాదాసు లక్ష్మి, అజయ్‌రాజ్, కల్కి, అనీల్ పాల్గొన్నారు.

5, 6, 7 తేదీల్లో చలో ఢిల్లీ

● బీసీ యువజన సంఘాల జాతీయ కార్యదర్శి రవీందర్

లక్ష్మీనగర్: చట్ట సభల్లో బీసీలకు 52శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఈ నెల 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టినట్టు బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఉప్పు రవీందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖనిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు తదితర సామాజిక డిమాండ్ల సాధనకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రవీందర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసమావేవంలో నాయకులు నోమూరి శ్రీధర్‌రావు, అంబటి రమేష్, పీ రమేష్, లవన్‌కుమార్, కృష్ణయాదవ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 పరిధిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను సోమవారం యాజమాన్యం, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. వకీల్‌పల్లె గనిలో శ్రీరామమూర్తి(డీప్యూటీ సూపరెండెంట్), సూరారపు ఎల్లయ్య(కోల్‌కట్టర్), బిల్లవేని కిష్టయ్య(జనరల్‌మజ్దూర్), పిట్టల వెంకటయ్య(జనరల్ మజ్దూర్), ఉడుతభూమయ్య(జనరల్ మజ్దూర్)లను శాలువాలతో సన్మానించి, బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, అధికారులు జీవన్, ప్రవీణ్, టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ పిట్‌సెక్రెటరీలు గట్టయ్య, రాకం లక్ష్మయ్యలు పాల్గొన్నారు. 7ఎల్ఈపీలో పదవీ విరమణ పొందిన రాజమౌళి (అండర్ మేనేజనర్), రాజయ్య(సీనియర్ మైనింగ్ సర్దార్), మంద నర్సయ్య, రాజయ్య(లైన్‌మెన్), బొడ్డుపల్లి లక్ష్మయ్య, రాంబాబు (కోల్‌కట్టర్), ఐలయ్య(కన్వేయర్ ఆపరేటర్), నారాయణ (జనరల్ మజ్దూర్) అధికారులు, తోటి కార్మికులు ఘనంగా సత్కరించారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: కేశోరాం సిమెంట్ కంపెనీ మైన్స్ విభాగంలో పని చేసే ఎస్ రాజయ్య పదవీవిరమణ సందర్భంగా సోమవారం అధికారులు, తోటి ఉద్యోగులు సత్కరించారు. మైన్స్ హెచ్ఓడ ఎం రవీందర్‌రెడ్డి, బీ రమేష్, జే ప్రవీణ్‌కుమార్, కే సదానందం, రాజయ్యకు శాలువాకప్పి, పూలమాలలు వేసి సత్కరించారు.

తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి

కార్యవర్గం ఎన్నిక

కోల్‌సిటీటౌన్: తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. సోమవారం గోదావరిఖనిలో సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాచర్ల రాజమౌళి, ఉపాధ్యక్షులుగా మార్క సుధాకర్ గౌడ్, బిందె నాగభూషణ్, ప్రధాన కార్యదర్శులుగా ఏ హరీష్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్, కార్యదర్శులుగా బీ సదయ్య, ఓ కొమురయ్య, కోశాధికారిగా నల్గొండ రమేష్, ప్రచార కార్యదర్శులుగా బత్తిని మల్లయ్య, మంజుల చందు, తోట కుమార్, అధికార ప్రతినిధులు పొన్నం విజయ్, సలహాదారులుగా రవీందర్, బుర్ర తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా ఐలయ్య, బీ శ్రీనివాస్, వీ శ్రీకాంత్, ఎన్ మల్లేష్, తిరుపతి ఎన్నికయ్యారు.

పదవీ విరమణ కార్మికులకు సత్కారం

గోదావరిఖని: సింగరేణి ఆర్‌జీ-1 మేడిపల్లి ఓసీపీలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను, కార్మికులను సోమవారం గని అధికారులు, కార్మికులు సత్కరించారలు జంగ కిషన్‌రెడ్డి (సూపరింటెండెంట్), శివ శంకర్‌సింగ్, పీ నర్సింహారాజు (హైడ్‌ఓవర్ మెన్), రాదండి మల్లేష్ (జనరల్ మజ్దూర్)లకు ప్రాజెక్టు అధికారి ఎం నరేందర్ శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ కే యాదయ్య, మేనేర్ ఎం గోవిందరావు, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్, సందీప్, సీఎంఓఏఐ ఆర్‌జీ-1 అధ్యక్షుడు పీ శ్రీనివాస్, నాయకులు గండ్ర దామోదర్‌రావు, జనగామ శ్రీనివాస్, యాదగిరి సత్తయ్య, గౌహర్‌బేగ్ పాల్గొన్నారు

అమ్మలాంటి అనాథ ఆశ్రమాన్ని ఆదరించాలి

● కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

అంతర్గాం: అమ్మలాంటి అనాథ ఆశ్రమాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తబితా అనాథ ఆశ్రమంలోని పిల్లలకు పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం నిర్వాహకుడు పెద్దంపేట శంకర్ అందించిన దుస్తులను అనాథ బాలికలకు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అనాథ ఆశ్రమానికి హృదయమున్న వారంతా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనాథ ఆశ్రమ ఆవరణలో మొక్కలు నాటారు. పెద్దంపేట శంకర్ తలపెట్టిన మథర్ థెరిస్సా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం కలెక్టర్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మల్లేశం, రామగుండం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సురేందర్, నాయకులు సింగం సత్తెయ్యగౌడ్, మడ్డి వెంకటేశ్‌గౌడ్, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్ పాల్గొన్నారు.

పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయండి



ఏసీపీ అపూర్వరావుకు వినతి పత్రం అందజేస్తున్న ధీనబంధు సభ్యులు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ఫైవింక్లయిన్‌లో మద్యం షాపులు, కల్లు దుకాణాలతో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సోమవారం ధీనబంధు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని ఏసీపీ అపూర్వరావుకు వినతి పత్రం అందజేశారు. రాత్రి వేళల్లో మద్యం సేవించి కొంత మంది ఆటోల కోసం వేచి చూస్తున్న మహిళలను, యువతులను వేధిస్తున్నారని, పోకిరీలు, మందుబాబుల బారి నుంచి కాపాడటానికి ఫైవింక్లయిన్‌లో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రహ్మత్‌పాషా, మద్దెల దినేష్, కొమ్ము చందు, శంకర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజేష్	: వాసుకి
ఊర్వశి	: గౌతమ్‌నంద
శ్రీనివాస	: నిన్నుకోరి
న్యూఅశోక	: ఫిదా

ఆంధ్రజ్యోతి
5★
పెద్దపల్లి
మంగళవారం 1 ఆగస్టు 2017
పెద్దపల్లి । సుల్తానాబాద్ । ఓదెల । జూలపల్లి । ఎలిగేడు । ధర్మారం । కాల్వశ్రీరాంపూర్

స్పోర్ట్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

సుల్తానాబాద్(జూలపల్లి): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్పోర్ట్సుక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారులు, నాయకులు చెరువు కట్ట ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దార్ రజిత, ఎంపీడీఓ వినోద్, డీవైఎస్ఓ రాజవీరు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, స్పోర్ట్స క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధికారులు

తహసీల్ కార్యాలయం చుట్టూ

రైతుల ప్రదక్షిణలు..

- ఏళ్ల తరబడి పరిష్కారం కానిసమస్యలు
- అధికారుల సమన్వయ లోపంతో ఇబ్బందులు
- సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

ఎలిగేడు: భూ సమస్యలు పరిష్కారించాలంటూ నెలల తరబడి రైతులు కార్యాలయం చుట్టు తిరుగుతూ పడిగాపులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలిగేడు మండలంలో రైతుల భూ సమస్యలు పరిష్కారం కావడం లేదు. వ్యవస్థ ఏర్పాటై నేటికి 16 ఏళ్లు గడిచినా మండలంలోని సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయే తప్పా పరిష్కార మార్గానికి దారి చూపడం లేదు. ఏ చిన్న సమస్యనైనా పరిష్కరించేందుకు అధికారుల మధ్య సమన్వయం లేకపోగా ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్నట్లు మండలంలో ప్రచారం సాగుతోంది.

ఇటీవల రెవెన్యూ అధికారులతో మడక ఉప తహసీల్దార్ రాజనరేందర్ బదిలీ చేయించుకొని వెళ్లారు. అంతకుముందు రెవెన్యూ కార్యాలయంలో ముడుపులు ఇవ్వనిదే పనులు సజావుగా జరుగడం లేదని అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం పలు గ్రామాల్లో ఉన్న భూములకు సంబంధించిన అంశాలు వివాదస్పదంగా మారడంతో వాటిని పరిష్కరించి నివేదికలు ఇచ్చేందుకు కిందిస్థాయి అధికారులు ముందుకు రాలేకపోతున్నట్లు వినికిడి. రైతుల నుంచి అమ్యామ్యాలు తీసుకోవడం వల్లనే అధికారుల్లో ఒకరిపై ఒకరికి పొంతనలేక పనులను చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. దీంతో అధికారులు, సిబ్బంది మధ్య విబేధాలు అక్రమమార్గాలకు తావిస్తున్నది. కొన్ని నెలలుగా ఆర్ఓఆర్, ఆన్‌లైన్ పహాణీ, 1-బీ రికార్డులను సరి చేయడం లాంటి సమస్యలపై రైతులు చెప్పులు కాళ్లు అరిగేలా తిరిగినా అధికారులు దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూ కార్యాలయంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకొని సక్రమ మార్గంలో పనిచేసే విధంగా కృషి చేయాలని మండల రైతులు కోరుతున్నారు.



ఎలిగేడులోని తహసీల్దార్ కార్యాలయం

రైతులకు సేవలు అందిస్తున్నాము..

- నాగరాజమ్మ, తహసీల్దార్, ఎలిగేడు



అధికారులు బదిలీపై వెళ్లుతున్నారు. ఎవరున్నా లేకు న్నా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతను ఇస్తాను. కంప్యూటర్స్ సహకరించకపోవడంతో ఆన్‌లైన్ సైట్ పనిచేయక పోవడం వల్ల జాప్యం జరుగుతుంది. గతంలో అసంపూర్తిగా ఉన్న రికార్డులను సరిచేసుకుంటూ రైతులకు అవసరమైన సేవలు అందిస్తున్నాము.

కొలిక్కి రాని భూ సమస్య..

- మాడ జలపతిరెడ్డి, రైతు, నారాయణపల్లి



నాకున్న భూమిని క్రమబద్ధీకరించి, రికార్డులు అందించాలని అధికారులకు దరఖాస్తు చేసుకున్న. తొమ్మిది నెలలు దాటిపోయింది. తహసీల్దార్ పొంతన లేని సమాధానం చెప్పుతూ దాటవేస్తుంది. త్వరితగతిన సమస్య పరిష్కారం కాకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను.

చెక్కు అందజేత

జూలపల్లి: మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ నివాసంలో సోమవారం తెలుకుంటకు చెందిన మ్యాకల అంజమ్మకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5500 చెక్కును రఘువీర్‌సింగ్ అందజేశారు. గతంలో అంజమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, ఎంపీటీసీ కాసర్ల రాజు, నాయకులు శాతాల్ల కాంతయ్య, వీసారపు వెంకటేశం, సొల్లు శ్యాం, గ్యాస్ వెంకటేశం, శ్రీను, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దంపేట ప్రభుత్వ పాఠశాలలోఉన్న విద్యార్థులకు నీడనిచ్చే చెట్టును ఎలాంటి అనుమతులు లేకుండా కొట్టి అమ్ముకున్న సర్పంచ్ దాసరి స్వామిపై చర్యలు తీసుకోవాలని పెద్దంపేట గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఎనగందుల వెంకటేశ్ మాట్లాడుతూ పాఠశాల చైర్మన్, హెచ్ఎం అనుమతులు లేకుండా చెట్టును నేలకూల్చి అమ్ముకున్న సర్పంచ్‌పై ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ ఎనగందుల వెంకటేష్, ఉపసర్పంచ్ ఓదెల రవి, పోలుదాసరి ఓదెలు, కొండిళ్ల ప్రశాంత్, గరిగంటి రాజేందర్, పిడుగు రవి, దాసరి రాజయ్య, పెరుగు అనిల్, దాసరి నాగరాజు, ఓదెల సాయి బోయిని రాజు, ఓదెల రాజు, రాకేష్, రాజ్‌కుమార్, బాలకృష్ణ, పిడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..

సుల్తానాబాద్(జూలపల్లి): సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన అడ్డగుంట హరీష్‌గౌడ్‌ను తెలంగాణ గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు. సోమవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేని నర్సాగౌడ్ నియామకం ఉత్తర్వును అందజేశారు.

నులిపురుగుల నివారణను విజయవంతం చేయాలి

ఓదెల: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ దీప్తిఅన్నారు. మండల కేంద్రంలో సోమవారం వైద్యసిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీహెచ్ఓ రవీందర్‌కుమార్, హెచ్ఎస్ అంజయ్య, క్రిస్టియానా, సాగర్, ఎంఈఓ లింగయ్య, ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఐ బదిలీ...

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో ఆర్ఐగా పని చేస్తున్న భగవంతరావు ముత్తారం బదిలీ చేశారు. కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న ధనలక్ష్మికి ఆర్ఐగా పదోన్నతిపై కాల్వశ్రీరాంపూర్‌లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిని శిక్షించాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మంగపేట గ్రామంలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిపై అత్యాచారానికి యత్నించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంగడి శ్రీనివాస్‌ను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్ అన్నారు. ఆయన సోమవారం మంగపేటలో బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో ఓ ఉపాధ్యాయుడు ఓ బాలికపట్ల అనుచితంగా ప్రవర్తించిన సంఘటన మరవక ముందే మరో ఉపాధ్యాయుడు అంగడి శ్రీనివాస్ మహిళ పట్ల అత్యాచారయత్నం చేయడంపై ఉపాధ్యాయుల సంఘాలు మూకుమ్మడిగా ఖండించాలన్నారు. అంగడి శ్రీనివాస్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామ విత్తనోత్పత్తిపై అవగాహన

జూలపల్లి: మండలంలోని నాగులపల్లి గ్రామంలో సోమవారం గ్రామ విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అరుణశ్రీ, ఇన్‌చార్జి ఏఓ డేవిడ్‌రాజు నిర్వహించారు. ఈ సంద్భంగా ఎంటీయు 1010 రకం వరి విత్తనోత్పత్తిపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ సతీష్, సాయిప్రసన్న, ఉపసర్పంచ్ అర్కండ రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు నెట్‌వర్క్ కెమెరాలు : ఏసీపీ

జూలపల్లి: గ్రామాల్లో నెట్‌వర్క్ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణ చేపట్టవచ్చని ఏసీపీ సింధుశర్మ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవా రం నెట్‌వర్క్ కెమెరా ప్రసారాన్ని ఆమె ప్రారంభించారు. సీసీ కెమెరాల కంటే అధునాతన టెక్నాలజీతో రూపుదిద్దుకున్న నెట్‌వర్క్ కెమెరాతో రాష్ట్రంలో ఎక్కడైనా జరిగే నేరాన్ని ఇక్కడ చూసే అవకాశముందన్నారు. సుల్తానాబాద్ సీఐ రాములు, ఎస్ఐ దేవేందర్, ఉన్నారు.



నెట్‌వర్క్ కెమెరాను ప్రారంభిస్తున్న ఏసీపీ సింధుశర్మ

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



ధర్మారం కాంగ్రెస్ అధ్యక్షుడిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ధర్మారం: సిరిసిల్లలో నేరెళ్ల ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తరలివెళ్తున్నారని సమాచారంతో సోమవారం ముందస్తుగా ధర్మారంలో నాయకులను అరెస్ట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌ను ఎర్రగుంటపల్లి వద్ద తన నివాసంలో అదుపులోకి తీపుకుని అరెస్ట్ చేశారు. అదేవిదంగా వివిధ గ్రామాలకు చెందిన 25మంది నాయకులను అరెస్ట్ చేశారు. ఠాణాలో కొన్ని గంటల పాటు తర్వాత వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఆయన వెంట పెర్క భాణేష్, అలువాల రాజేశం, సామంతుల నర్సింగం, సాగంటి కొండయ్య, గుర్రం తిరుపతిగౌడ్ ఉన్నారు.

సుల్తానాబాద్(జూలపల్లి): మండలం నుంచి సిరిసిల్లసభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలిపోతారనే ముందస్తు సమాచారంతో సుల్తానాబాద్ పోలీసులు స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, ముత్యం రమేష్‌గౌడ్, బొంగోని అనిల్‌గౌడ్, కూకట్ల గోపి, ఊట్ల వరప్రదీప్, సాజిద్, కామ సంజీవ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: సిరిసిల్లలో జరిగే కాంగ్రెస్ సభకు వెళ్లకుండా పోలీసులు మండలంలోని కాంగ్రెస్ నాయకులను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసి వదిలేశారు. కాంగ్రెస్ నాయకులు మున్నీర్, మేడి అశోక్, చదువు రాంచంద్రారెడ్డి, సబ్బని రాజమల్లు, మెట్టు కొమురయ్య, ఒరుగంటి కొమురయ్య, సీపతి మొగిలి, మొగిలి సదానందం బియ్యాల సదయ్య, పులి సంపత్‌రెడ్డి, పాల రాజేశం, కాసర్ల సాంబశివ రావు, గోపగోని శ్రీకాంత్, రామగుండం రాజయ్య, మూడెత్తుల సంపత్ సతీష్ ఉన్నారు.

ఎలిగేడు: సిరిసిల్ల రాజన్న జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన బహిరంగసభకు వెళ్లకుండా ముందస్తుగా ఎలిగేడు మండలంలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజేశం, సీనియర్ నాయకులు మామిడాల రమేష్, గంధం విక్రం, శ్రీనివాస్, వెంకటేష్, కవ్వంపల్లి శంకర్ తదితరులను అరెస్ట్ చేసి సాయంత్రం విడుదల చేశారు.

ఓదెల: ఓదెల మండలంలో ప్రస్తుతం పోలీసుల అదుపులో సింగిల్‌విండో చైర్మెన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాడగోని సురేందర్, ఉపసర్పంచ్ ఆళ్ల సుమన్‌రెడ్డి, వినకొండ అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేశం ఉన్నారు.

ఉపాధ్యాయుడిని తొలగించాలని వినతి

కలెక్టరేట్: జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండలం, మంగపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడిని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఏబీవీపీ పట్టణ ఇన్‌చార్జి రేపాల విక్రమ్ అన్నారు. సోమవారం కలెక్టర్‌లో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌కు ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందించారు. అంనతరం విక్రం మాట్లాడుతూ మంగపేట పాఠశాలలో మధ్యాహ్న బోజనం వండిపెడుతున్న వంటమనిషిపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అదే కాకుండా అమ్మాయిల పట్ల సదరు ఉపాధ్యాయుడు నిక్‌నేమ్‌లతో పిలిచి ఆసభ్యంగా ప్రవరిస్తున్నాడు. అలాంటి ఉపాధ్యా వృత్తిలోంచి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు సాయిరాం, సాగర్, రాజ్‌కుమార్, ప్రశాంత్, నవీన్, సాయికిరణ్, సుమంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్: జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండల మంగపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న వంట మనిషిపై అత్యాచార యత్నానికి పాలుపడిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లెనిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పవలసిన ఉపాధ్యాయుడే అవిజ్ఞానంగా వ్యవహరించడం సరికాదని అలాంటి వారు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగితే ఉపాధ్యాయ వృత్తికే కలంకం అని అన్నారు. ఒక వైపు ప్రభుత్వం సర్కారు బడులను మెరుగు పరుస్తామని చెపుతుంటే ఇలాంటి సంఘటనలతో ప్రభుత్వ పాఠశాలల మూసివేసే పరిస్థితి వస్తుందని అన్నారు.

బాలల సైన్స్ కాంగ్రెస్ బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ వెంకటేశ్వర్‌రావు

కలెక్టరేట్: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ బ్రోచర్‌ను, బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. 2వ తేదిన ఉదయం 10 గంటలకు బాలల సైన్స్ కాంగ్రెస్, ఇన్‌స్పైర్, మనక్, అటల్ టింకరింగ్ ల్యాబ్ తదితర అంశాలపై ట్రినిటి డిగ్రీ కళాశాలలో జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి వేణుమనోహర్, జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు, జిల్లా ఎన్‌సీఎస్సీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐగా రవికుమార్

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐగా రవికుమార్‌ను నియమిస్తూ డీఐజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించగా, ఆయనను ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసే ట్రాపిక్ ఎస్ఐ విజయ్‌కుమార్‌ను మంచిర్యాల ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీ చేశారు.

ఓటు హక్కు మన అందరి బాధ్యత

- ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టరేట్: జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటరుగా నమోదు చయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఇంటరాక్టివ్ స్కూల్ ఎంగేజ్మెంట్‌లో భాగంగా 15 నుంచి 17 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1, 2017 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఫారం-6 కొత్త ఓటరు నమోదు, ఫారం-7 తొలగింపు జాబితా కొరుకు, ఫారం-8 సవరణలు, ఫారం-8ఏ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పోలింగ్‌స్టేషన్ ఉండి ఇంకొక పోలింగ్ స్టేషన్‌కు మార్పు చేసుకొనుటకు ఫారం-6ఏను భారతీయ పౌరులు నమోదు చేసుకొనుటకు ఉపయోగించవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డీప్యూటీ తహసీల్దార్ ప్రవీన్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖం చాటేసిన వరుణుడు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వర్షాకాలం సగం ముగిసింది. గడిచిన రెండు మాసాల్లో కురిసిన వర్షాలు సాధారణ వర్షపాతానికి కూడా చేరుకోక పోగా, 23 శాతం లోటు వర్షపాతం ఉండడం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నది. మున్ముందు వర్షాలు పడకపోతే సాగు చేసిన పంటల పరిస్థితి ఏమి కావాలని కలవరానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 55 శాతం పంటలు మాత్రమే సాగయ్యాయి. జూన్‌లో సాధారణ వర్షపాతం 169.1 కాగా, 216.8 మిల్లిమీటర్ల వర్షం పడింది. జులైలో సాధారణ వర్షపాతం 303.9 మిల్లీ మీటర్లకు గాను 148.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అన్ని మండలాల్లో సాధారణాని కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యింది.

జిల్లాలోనే అతి తక్కువ వర్షపాతం ధర్మారం మండలంలో నమోదయ్యింది. ఈ మండలం లో సాధారణం కంటే 50 శాతం తక్కువ వర్షాలు పడ్డాయి. రామగుండంలో 31 శాతం, కమాన్‌పూర్‌లో 8 శాతం, పెద్దపల్లిలో 25 శాతం, జూలపల్లిలో 5 శాతం, ఎలిగేడులో 23 శాతం, సుల్తానాబాద్‌లో 9 శాతం, ఓదెల మండలంలో ఒక శాతం, కాల్వశ్రీ రాంపూర్‌లో 21 శాతం, ముత్తారంలో 34 శాతం, మంథని మండలంలో 35 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. ఇప్పటి వరకు భారీ వర్షాలు పడక పోవడం వల్లనే నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండ లేదు. సీజన్ ఆరంభంలో జూన్ లో వర్షాలు సమృద్ధిగా పడ్డాయి. సాధారణానికంటే అధికంగా వర్షాలు పడ డంతో పలు చెరువులు, కుంటల్లోకి, వ్యవసాయ బావు ల్లోకి నీళ్ల వచ్చాయి.

వర్షాధారంగా సాగు చేసే పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, తదితర పంటలను సాగు చేశారు. పత్తి పంట గత ఏడాది కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. 94,892 ఎకరాల్లో సాగవుతుందని అధికారులు అంచనా వేయగా 97,709 ఎకరాల్లో సాగు చేశారు.

● జూన్, జులైలో వర్షపాతం మిల్లీమీటర్లు

మండలం	సాధారణ	పడింది	తేడా
ధర్మారం	486.6	241.6	50 శాతం
రామగుండం	518.8	359.2	31
కమాన్‌పూర్	456.3	432.8	8
పెద్దపల్లి	449.7	339.3	25
జూలపల్లి	414.5	393.5	5
ఎలిగేడు	494.7	378.8	23
సుల్తానాబాద్	494.7	450.2	9
ఓదెల	427.4	421,8	1
కాల్వశ్రీరాంపూర్	480.0	378.6	21
ముత్తారం	473.4	310.6	34
మంథని	496.3	201.8	35
మొత్తం సగటు	473.0	365.6	23

● జిల్లాలో సాగైన పంటలు

పంట	సాధారణ	సాగు
వరి	10,5,150	18,130
పత్తి	9,4,897	97,709
మొక్కజొన్న	11,022	3,581
కంది	1,677	791
పెసర	1,382	279
ఇతర	5,127	1,736
మొత్తం	21,9235	1,22,228

మొక్కజొన్న 11022 ఎకరాలకు 3581 ఎకరాలు మాత్రమే సాగయ్యింది. వరి సాగు అంచనా 1,05,150 ఎకరాలకు 18,130 ఎక రాల్లో మాత్రమే సాగయ్యింది. ఆరుతడి పంటల్లో పప్పు దినుసుల సాగు తగ్గినప్పటికీ, ప్రధానంగా పండించే వరి సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉన్నది. కేవలం వ్యవసాయ బావుల కింద మాత్రమే వరి నాట్లు వేస్తున్నారు. శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండక పోవడంతో వరి సాగు పెరగడం లేదు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీళ్ల లేక వెల వెలబోతున్నది. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రాజెక్టు ఆయకట్టు భూములు సాగులోకి రావడం కష్టమే. సీజన్ ఆరంభంలో కురిసిన వర్షాలు వేసిన పత్తి పంట ప్రస్తుతానికి బాగానే ఉన్నప్పటికీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కొన్ని గ్రామాల్లో నీళ్ల తీసుక వచ్చి చల్లుతున్నారు. గత ఏడాది రెండు మాసాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, రిజర్వాయర్లకు జలకళ వచ్చింది. ఎస్సారెస్పీ ద్వారా రబీ సీజన్‌లో నీటిని వదిలి పెట్టడంతో కరువు తీరా పంటలు సాగయ్యాయి. వచ్చే ఆగస్టు, సెప్టెంబర్‌లో భారీ వర్షాలు పడకుంటే వేసిన పంటలు ఎండి పోయి చేతికి రాని పరిస్థితి ఏర్పడింది. భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయి.

ప్రజావాణిపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

● ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టరేట్: ప్రజావాణిపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

వితంతు పెన్షన్ మంజూరు చేయండి..

- మట్ట పద్మ, కమాన్‌పూర్



నా భర్త 2011 జూలైలో చనిపోయిండు. నేను నిరుపేదరాలుని. నాకు వితంతు పింఛన్ మంజూరు కొరుకు కలెక్టరేట్‌కు మూడు సార్లు వచ్చి ఫిర్యాదు చేసిన. నాకు పింఛన్ మంజూరూ చేయడం లేదు. అధికారులు మేలో కూడా ఫిర్యాదు చేసి ఎంపీడీఓను కలవమన్నారు. అయినా కూడా సదరు అధికారి పింఛన్ మంజూరు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. దయచేసి కలెక్టర్‌గారు నాకు వితంతు పింఛన్ మంజూరు చేయించగలరు.

నాకంటే చిన్నోళ్లకి పింఛన్ వస్తుంది..

- అయిల నర్సయ్య, ఎన్‌టీపీసీ



నా వయస్సు కంటే చిన్న వారికి పింఛన్ అత్తంది. నాకు 70 ఏళ్ల వరకు వయస్సు ఉండి నడవలేని స్థితిలో ఉన్నా కూడా నాకు వృద్ధాప్య పింఛన్ ఇస్తాలేరు. ప్రజావాణిలో ఇప్పటికీ నాలుగు సార్లు పింఛన్ కొరకు దరఖాస్తు చేసిన కలెక్టరయ్యా పిలిచి అధికారికి ముసలయినకి పింఛన్ ఇయ్యిమని చెప్పిన కూడా ఇస్తలేరని ఇన్‌చార్జి కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు.

బ్రాహ్మణపల్లి పాఠశాలను కొనసాగించాలి

- ఏవోకు వినతిపత్రం అందించిన ఏబీవీపీ నాయకులు

కలెక్టరేట్: పెద్దపల్లి జిల్లాలో బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలను మూసివేయకుండా యథావిధిగా కొనసాగించాలని ఏబీవీపీ పట్టణ బాధ్యుడు రేపాల విక్రమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆడ్మినిస్ట్రేటివ్ అధికారి నాగార్జున్‌కు ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయిరాం, సాగర్, రాజ్‌కుమార్, ప్రశాంత్, నవీన్, సాయికిరణ్, సుమంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	70.00	79.00
విత్‌స్కిన్	110.00	115.00
స్కిన్‌లెస్	140.00	150.00
బోన్‌లెస్	260.00	300.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

లక్ష బిల్వార్చన అభిషేకం

పెద్దపల్లి కల్చరల్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయంలో సోమవారం లక్ష బిల్వార్చన అభిషేకాన్ని నిర్వహించారు. శ్రావణ సోమవారం ప్రత్యేకంగా నిర్వహించే ఈ పూజలో శ్రీరామలింగేశ్వరస్వామి లక్ష పత్రాలతో అలంకరించి అభిషేకాన్ని ఆలయ పూజారి మధుశర్మ జరిపించారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ‘ఖని’లో రెండు ముఠాల అరెస్టు
- రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ వెల్లడి

గోదావరిఖని: డబ్బుల ఆశతో మోసాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను సోమవారం రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ అరెస్టు చూపారు. రద్దు అయిన పాతనోట్ల మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.35.74లక్షల పాతనోట్లతో పాటు ఒక బొలేరో వాహనాన్నిస్వాధీనం చేసుకున్నట్లు,వీటివిలువ రూ.40 లక్షల ఉంటుందన్నారు. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పంచలోహ విగ్రహాల దొంగల ముఠాను కూడా అరెస్టు చూపారు.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ముఠాల అరెస్టు వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంనకు చెందిన గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తన బంధువు హైదరాబాద్ నివాసి అయిన చిట్టి ఉదయ్‌కుమార్‌కు ఎవరైనా పాత నోట్లు తీసుకువస్తే వాటిని మార్చి కొత్తనోట్లు ఇస్తామని చెప్పాడు. దీంతో ఉదయ్‌కుమార్ తన స్నేహితుడైన కాంత ప్రకాష్‌కు విషయం చెప్పడంతో, ప్రకాష్ చిత్తూరు జిల్లాలోని మదనెపల్లిలో ఉండే తన స్నేహితుడు చింతల హర్షవర్ధన్‌కు ఎన్‌ఆర్‌ఐ కోటా కింద పాతనోట్లు మార్పిడి చేయడానికి అవకాశం ఉందని తెలిపాడు. దీంతో హర్షవర్ధన్ తన వద్ద ఉన్న రూ.25లక్షల విలువైన పాత నోట్లను తీసుకుని హైదరాబాద్‌కు వచ్చాడు. అక్కడ ప్రకాష్ తన వద్ద ఉన్న రూ.5లక్షల విలువైన పాతనోట్లు, మరో మిత్రుడు సందీప్ తన వద్ద ఉన్న రూ.5.76లక్షలు, మొత్తం రూ.35.76లక్షల పాతనోట్లతో ఉదయ్‌కుమార్‌తో కలిసి బొలేరో వాహనంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చారు. వీరు ఎన్‌టీపీసీలోని ఒక లాడ్జిలో రూము తీసుకున్నారు. లాడ్జి వద్దకు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాదాసు రవీందర్ రావడంతో పాతనోట్లు తీసుకువచ్చిన హర్షవర్ధన్, కాంత ప్రకాష్, సందీప్, ఉదయ్‌కుమార్‌లు నోట్ల మార్పిడికి ప్రయత్నిస్తుండగా సమాచారం మేరకు రామగుండం సీఐ వాసుదేవరావు ఈ ముఠా సభ్యులను పట్టుకున్నట్టు తెలిపారు. విచారణలో పాత నోట్ల ను కమీషన్‌మీద మార్పిడి చేస్తున్నట్టు నిందితులు అంగీకరించారని వివరించారు.నిందితుల నుంచి రూ.35.76 లక్షల విలువైన పాత నోట్లు, వారు ప్రయాణించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.


ముఠాల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్

అదేవిధంగా గోదావరిఖనిలో పంచలోహ విగ్రహాలను అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్నల్‌దాస్ విజయ్ అక్కడ ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్నా డని, అతనికి గోదావరిఖనికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి రామస్వామికి పరిచయస్తుడు కావడంతో విజయ్ తన వద్ద దగ్గర రూ.20లక్షల విలువ చేసే రెండు పంచలోహ బుద్ధుని విగ్రహాలు ఉన్నాయని, వాటిని అమ్మిపెట్టాలని కోరాడు.దీంతో రామస్వామి తనకు పరిచయం ఉన్న బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగికి నీలం తిరుపతికి విషయం చెప్పాడు. విగ్రహాలను అమ్మిపెడితే కమీషన్ వస్తుందని చెప్పడంతో విగ్రహాలు అమ్మేందుకు తిరుపతి అంగీకరించాడు. దీంతో విజయ్ ఒక పంచలోహ బుద్ధ విగ్రహాన్ని రామస్వామితో కలిసి నీలం తిరుపతికి ఇచ్చాడు. ఇంట్లో అమ్మకానికిసిద్ధంగా ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు తిరుపతి ఇంటి వద్ద తిరుపతితో పాటురామస్వామిని అదుపులోకి తీసుకుని విచారించడంతో పాటు హైదరాబాద్‌కు వెళ్లి విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ముగ్గురు నిందితుల నుంచి రెండు పురాతన పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.వీటి విలువ రూ.40లక్షలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ హెచ్చరించారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ కర్ర విజేందర్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, ఎన్టీపీసీ ఎస్‌ఐ చంద్రకుమార్ పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, పంచలోహ విగ్రహాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘట న కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లిలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. పత్తి స్వామిరెడ్డి(57)తనకున్న వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల పొలం వేశాడు. వర్షాలు సరిగా లేని కారణంగా సాగునీరు అందక పొలం ఎండిపోతున్నది. వ్యవసాయసాగు, కుటుంబ అవసరాల రీత్యా స్వామిరెడ్డికి రూ.4 లక్షల వరకు అప్పు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం నీరులేక పొ లం ఎండిపోవడంతో మనస్తాపానికి గురై ఇంటికి తిరిగి వచ్చాడు. పొలం ఎండిపోవడం, అప్పులు తీరవనే మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన స్వామిరెడ్డి భార్య కేకలు వేయడంతో చుట్టు పక్కలవారు సుల్తానాబాద్‌కు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ధాన్య వ్యాపారి అరెస్టు

ఓదెల: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి మోసం చేసిన సంఘటనలో సిద్దిపేట జిల్లా వాసి పోలీసులకు పట్టుబడ్డాడు. మండలంలోని నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అమాయక రైతులను మోసం చేసి పరారీలో ఉన్న పేరాల తిరుపతిరావును అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దర్గాపల్లికి చెందిన తిరుపతిరావు నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు రూ.65 లక్షల విలువ చేసేధాన్యాన్ని తూకం వేసుకొని తీసుకెళ్లాడు. వ్యాపారి రాకపోవడంతో మోసానికి గురైనట్లు గుర్తించిన రైతులు పోలీసులను ఆశ్రయించడంతో ధాన్య వ్యాపారి మోసం బహిర్గతమైంది. గతంలో ఇతని బావ రైతులను మోసం చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు తిరుపతిరావు కూడా రైతులను నట్టేటముంచుతున్నాడని ఎస్‌ఐ తెలిపారు.ప్రస్తుతం నాంసానిపల్లి రైతులకు రూ.14 లక్ష లు రావాల్సి ఉందని ఎస్‌ఐ తెలిపారు.

పుస్తెలతాడు అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ : మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్. మధు సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చింతనూరి భీంరావు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భీంరావు వద్ద ఇదే గ్రామానికి చెందిన మారంపెల్లి రాజయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పని సరిగ్గా చేయకపోవడంతో రాజయ్యను భీంరావు పనిలో నుంచి తొలగించాడు.గుర్తుతెలియని వ్యక్తి భీంరావు భార్య మెడలోంచి మూడు తులాల పుస్తెల తాడును అపహరించుకుపోయాడు.బాధితులు జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటి ఎస్సై రామ్మూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గుర్తు తెలియని దొంగను మారంపెల్లి రాజయ్యగా గుర్తించి కోర్టుకు హాజరుపరిచారు.

కోర్టు కానిస్టేబుల్ సాబీర్ 8 మం ది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఏపీపీ జ్యోతి రెడ్డి కేసు వాదించారు. వాదోపవాదనలు విన్న జడ్జి మధు నేరం బుజువు కావడంతో ముద్దాయి మారంపెల్లి రాజయ్యకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించ ని క్రమంలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభ వించాలని తీర్పునిచ్చారు.

కబలించిన అతివేగం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

బోయినపల్లి :మండలంలోని వరదవెల్లి పునరావా సకాలనీ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందా రు.మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన బూర శ్రీనివా స్(25) అనే యువకుడు రాజన్నపేటకు వెళ్తున్నాడు. వేములవాడకు చెందిన పుప్పాల నరేశ్ (20), సాయి (21), శీలం శ్రీకాంత్‌లు మరో ద్విచక్ర వాహనం పై బోయినపల్లి నుంచి కొదురుపాకవైపు వస్తున్నారు. ము గ్గురు యువకులు అతివేగంగా వచ్చి శ్రీనివాస్ ప్రయా ణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈప్రమాదంలో పుప్పాలనరేశ్, సాయి, శ్రీనివా స్‌లు అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన శ్రీ కాంత్‌ను చికిత్స నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి త రలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వేములవాడ టౌన్ సీఐ, ఎస్‌ఐ మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.


సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

– బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉద్వేగం... ఉత్కంఠ



మీరాకుమార్‌తో తన గోడు వెల్లబోసుకుంటున్న బాధిత కుటుంబసభ్యురాలు, కరీంనగర్ జైలు వద్ద పోలీసుల బందోబస్తు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరేళ్ల, జిల్లెల్ల ఘటన బాధితులకు అండగా కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమం రెండు రోజుల పాటు ఉత్కంఠ, ఉద్వేగ పరిస్థితుల మధ్య కొనసాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాల మధ్య ఇసుక లారీలను దహనం చేశారని 12 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని 26 రోజుల క్రితం పోలీసులు అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా పరిగణించాయి. సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ, బాధితులను పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు యజాతీయ నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించారు. పోలీసులు బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ సభను జరిపి తీరుతామని అనడంతో రెండు రోజులుగా ఉత్కంఠ పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సిరిసిల్లలో 30 పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం పెట్టుకున్న దరఖాస్తును పోలీసులు, కలెక్టర్ తిరస్కరించారు. యథావిధిగా సభ ఏర్పాటు, బాధితుల పరామర్శకు ఏర్పాట్లు చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఆదివారం రాత్రి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు ఇతర నేతలు కరీంనగర్‌కు చేరుకున్నారు.

● భారీగా పోలీసు బలగాల మోహరింపు

దీంతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బలగాలను మోహరింపజేశారు. ఆరు వందల మంది వరకు డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డుల వరకు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం కోర్టును కూడా ఆశ్రయించారు. సోమవారం కోర్టు నుంచి అనుమతి రాకపోవడంతో కరీంనగర్ నుంచి సిరిసిల్ల వరకు పోలీస్ బలగాలు బందోబస్తుగా ఉండడం ఏ క్షణమైనా మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం సాగింది. సిరిసిల్లకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు తరలిరాగా సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే అడ్డుకోవడంతో తిరిగి వెళ్లిపోయారు.

● నిఘా నీడలో సిరిసిల్లకు పయనం...

కాంగ్రెస్ పార్టీ ఛలో సిరిసిల్ల బహిరంగ సభ నేరేళ్ల, జిల్లెల్ల బాధిత కుటుంబాల పరామర్శకు మీరాకుమార్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేతలందరూ సిరిసిల్లకు బయల్దేరారు. కాంగ్రెస్ నాయుకులు వ్యూహాత్మకంగా నేరుగా బైపాస్ రోడ్డు నుంచి తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాలకు మీరాకుమార్ కాంగ్రెస్ అగ్రనేతలు చేరుకున్నారు. అప్పటికే గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌తో పాటు సిరిసిల్ల, జగిత్యాల ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు, 25 మంది సీఐలు 35 మంది ఎస్‌లు, 600 మంది సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు మీరాకుమార్ కు స్వాగతం పలికారు. మీరాకుమార్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభాపక్ష నేత జానారెడ్డి, ఉపనేత జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వి హన్మంత రావు, మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీ, పొన్నాల లక్ష్మయ్య, సుద్దాల దేవయ్య, మాజీ విప్ ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీ మధు యాష్కీ, పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మీరాకుమార్ రాకతోనే టీ ఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మీరాకుమార్ బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

పర్యటన సాగిందిలా..

- 12.40 కరీంనగర్ జైల్లో బాధితులకు మీరాకుమార్, కాంగ్రెస్ నేతల పరామర్శ
- 1.30: డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం
- 1.40: నేరెళ్లలో బహిరంగ సభకు అనుమతి నిరాకరిస్తూ కోర్టు ఉత్తర్వులు
- 2.30: నేరెళ్లకు పయనం
- 3:15: నేరెళ్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 4:15: జిల్లెల్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 5:30: హైదరాబాద్‌కు తిరుగుపయనం

● కంటతడి పెట్టిన మీరాకుమార్

ఢిల్లీ నుంచి పెద్దామె వస్తుందని తమ బాధలు వింటుందని, తమకు న్యాయం చేస్తుందని రెండు రోజులుగా బాధిత కుటుంబాలు ఎదురు చూశాయి. సోమవారం మధ్యాహ్నం మీరాకుమార్ నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యలయానికి చేరుకున్నారు. అప్పటికే లారీ ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబంతోపాటు పోలీస్‌లు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురై జైల్లో ఉన్న మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హరీష్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, కుటుంబ సభ్యులు ఉన్నారు. మీరాకుమార్ రావడంతోనే ఒక్కసారిగా కన్నీటి పర్యంత మయ్యారు. పోలీసులు అర్ధరాత్రి తమ వారిని తీసుకెళ్లిన విధానాన్ని చెపుతూ కంటతడి పెట్టారు. వారిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా తమపై బ్రోతల్ కేసులు పెడుతామని భయ పెట్టారని కులం పేరుతో దూషించారని తెలిపారు. వారి బాధ విన్న మీరాకుమార్ కూడా కంట తడి పెట్టారు. అండగా ఉంటానని, అందుకే ఢిల్లీ నుంచి వచ్చానని తెలిపారు. వారిని ఓదార్చి జిల్లెల్ల గ్రామంలోని చీకోటి శ్రీనివాస్, గణేష్, బత్తుల మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పిల్లలను చూసి మీరాకుమార్ చలించిపోయారు. చిన్నారులను దగ్గరికి తీసుకుని మంచి చదువులు అందిస్తానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. లారీలు ఢీకోని మృతిచెందిన భూమయ్య, కరుణాకర్, మల్లేశం కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరాకుమార్ వెంట జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ల శారద, పీసీసీ ప్రధాన కార్యదర్శులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేణుగోపాల్, చీటి ఉమేష్‌రావు, కెకె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

● అనుమతివ్వకపోవడం శోచనీయం

- మాజీ మంత్రి దానం నాగేందర్

ఆంధ్రజ్యోతి, కరీంనగర్: నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్య అవివేకమైందని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఆయన నేరెళ్ల జైలు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల, జిల్లెల్ల, రాంచంద్రాపూర్ గ్రామాలకు చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగు రోజులపాటు గొడ్డునుబాదినట్లు బాదరని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనసాగిస్తుందన్నారు. గతంలో జైలు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తే అనుమతి ఇచ్చేవారని, కాని నేడు జైళ్ల శాఖ డీఐజీ జైలులో కూర్చుని అనుమతులు పరిశీలించే అవసరమేమున్నదని అన్నారు. ప్రభుత్వం విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు.

● కరీంనగర్ జైలు వద్ద భారీ బందోబస్తు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్ల ఘటనలో కరీంనగర్ జిల్లా జలైలో ఉన్న 8 మంది బాధితులను లోక్‌స మాజీ స్పీకర్ మీరాకుమార్ పరామర్శించారు. సోమవారం మద్యాహ్నం 12:40 గంటలకు ఆమె కరీంనగర్ జైలుకు చేరుకుని 8 మంది బాధితులను పరామర్శించారు. నాటి ఘటన, ఆ తరువాత జరిగిన పరిణామాలను బాధితులను అడిగి తెలసుకున్నారు. మీరాకుమర్‌తో పాటు తెలంగాణ ఇన్‌చార్జి కుంతియా, ఎస్సీసెల్ చైర్మన్ కొప్పుల రాజు, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, ఏఐసిసి కార్యదర్శి వి హన్మంతరావులను రెం డు విడతలుగా ములాఖత్‌కు జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ అనుమతించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సంపత్‌లు జైలు లోపలికి వెళ్ళినప్పటికీ వారిని అనుమతించలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. జైలు పెట్రోల్‌బంక్ వద్దనే భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు, నాయకులు, కార్యకర్తలు జైలు ఆవరణలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జైలు ములాఖత్ ఉన్న వారినే ఆవరణలోకి అనుమతించాలని పోలీసు అధికారులు నిర్ణయించినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు సృష్టించమని, సహకరించాలని పొన్నం ప్రభాకర్ జైలు వద్ద విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డిని కోరారు. దీంతో కొందరు నాయకులను జైలు ఆవరణలోకి అనుమతించారు.

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం...

● లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్లలో దళితులు, వెనుకబడిన తరగతుల వారిపై పోలీసుల దాడిని పార్లమెంట్ ఉభయసభల్లో ప్రస్తావిస్తామని, ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అన్నారు. పోలీసుల దెబ్బలతో తీవ్రంగా గాయపడి కరీంనగర్ జైలులో ఉన్న ఎనిమిది మంది బాధితులను ఆమె సోమవారం పరామర్శించారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారిని విచక్షణ రహితంగా హింసించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతోపాటు బాధితులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ వర్గాలవారైతే కోరుకున్నారో వారిపైనే పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని, రక్షించేవారే భక్షకులుగా మారి దాడులు చేశారని ఆమె విమర్శించారు. ఇసుక రవాణా కారణంగా ఇప్పటి వరకు తమ గ్రామంలో ఐదుగురు చనిపోయారని అక్కడి సర్పంచ్ తెలిపారని, బాధ్యులైన ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇసుక మాఫియా ఆగడాలు చూస్తే వారికోసమే ఈ తెలంగాణ రాష్ట్రం ఇచ్చామా అని అనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకమాఫియాను అంతంచేయాలన్నారు. జైలులో ఉన్న బాధితులను చూస్తే కన్నీరు ఆగడం లేదని, ఐదు రోజులపాటు పోలీసులు పెట్టిన హింసలతో ఒకరి కిడ్నీ చెడిపోగా ఒకరికి ఊపిరితిత్తుల ఎముక విరిగిందని, వారికి కరెంట్ షాక్‌లు ఇచ్చారని ఆమె అన్నారు. తమపై జరిగిన హింసను కోర్టులో చెబితే వారి కుటుంబ సభ్యులైన మహిళలను బ్రోతల్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని తెలిపారు. తెలంగాణ వస్తే మహిళలకు గౌరవం లభిస్తుందని ఆశించామని ఇప్పుడు అదే తెలంగాణలో సిగ్గు చేటైన పరిస్థితులున్నాయన్నారు. తెలంగాణలో దళితులపై దాడులు బాధించిందన్నారు. కష్ట సుఖాల్లో తెలంగాణ ప్రజలు తనను గుర్తుచేసుకున్నందుకు దన్యవాదాలన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మీరాకుమార్

● కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా..

- పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, పోలీసులు వారికి ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారనివిమర్శించారు. డీజీపీ అనురాగ్‌శర్మ నుంచి కిందిస్థాయి అధికారి వరకు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తన బంధువులు ఇసుక కాంట్రాక్టుల్లో ఉన్నారా లేరా, సంతోష్ రావు నేతృత్వంలో గోల్డ్ మైన్ ఇసుక రవాణా చేస్తుందా లేదా కేసీఆర్ జవాబివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్పీ ఎవరి అండ చూసుకొని రెచ్చిపోతున్నారో, డీజీపీ, ఎస్పీ ఎవరి ఒత్తిడి వల్ల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారో చెప్పాలని ఆయన అన్నారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరాడుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

● బాధితుల గొంతుకలమవుతాం...

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: 'నేరెళ్ల ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలి. బాధితుల గొంతునవుతాం' అని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. నేరెళ్ల, జిల్లెల్లలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీలు ఎందుకూ బాధిత కుటుంబాలను పరామర్శించడానికి రాలేదని అన్నారు. బాధిత కుటుంబాల పిల్లలకు మంచి విద్యను అందిస్తామని, బాధితులకు వైద్య సేవలు అందిస్తామని అన్నారు. దళితులు పులిబిడ్డలాగా ధైర్యంగా బతకాలని, సంపదను సృష్టించే వాళ్లం మనమే అన్నారు.

● నా నేతృత్వంలోనే ఎన్నికలకు..

- టీపీసీసీ అధ్యక్షుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తన నేతృత్వంలోనే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీకి దిగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. తన నాయకత్వంలోనే వచ్చే ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగుతుందని చెప్పి టీపీసీసీ అధ్యక్ష పదవిపై జరుగుతున్న ఊహాగానాలకు తెరదించారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తర్వాత కాంగ్రెస్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. నేరెళ్ల బాధితులను లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తోపాటు కలిసి పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతులు, దళితులు, అనేకవర్గాలు దగా పడుతున్నారని అన్నారు.

'టీబీజీకేఎస్‌ను కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటు'

బెల్లంపల్లి టౌన్ : కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్‌ను, తమ సంఘాన్ని జాతీయ కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటని టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియ కార్యదర్శి నర్సయ్య, సత్యనారాయణ, ఫిట్ సెక్రటరి దాసరి శ్రీనివాస్, నా యకులు గెల్లి రాజలింగు, దుర్గం శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన అధికారికి సన్మానం

గోదావరిఖని: సింగరేణిలో క్వాలిటీ జీఎంగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన కొమ్ము బైరయ్యను సోమవారం అధికారులు ఘనంగా సన్మానించారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం వీ విజయపాల్‌రెడ్డి బైరయ్యకు శాలువాకప్పి పూలమాలలు వేసి సత్కరించారు. అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ హరిశంకర్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బైరయ్య, హరిశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సేఫ్టీ జీఎం రవి సుధాకర్‌రావు, ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, ఇన్‌చార్జి డీజీఎం మంచాల శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్‌కుమార్, అనీఫ్ పాల్గొన్నారు. అలాగే సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సూపర్ వైజర్‌గా పని చేస్తూ పదవీవిరమణ పొందిన చంద్రమౌళిని అధికారులు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ ఈఈ వసంత్‌కుమార్, నాయకులు బంగార్‌రెడ్డి, నర్సింహాస్వామి, అబూబాకర్, రాజమౌళి, వెంకటేశ్వర్లు, రాయమల్లు, వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

'ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి ఆపరేటర్ల ఖాళీలను భర్తీ చేయాలని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. డివిజన్‌లో సుమారు 80ఎస్‌డీఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తి జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఎస్‌డీఎల్ యంత్రాలకు కావల్సిన సామగ్రి లేనందున యంత్రాలు సరిగా నడువక ఆపరేటర్లు అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మల్లేష్, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెసరి రాజయ్య, బియ్యాని శ్రీనివాస్, రాజేందర్, ఇబ్రాయిల్, రాజయ్య, కోటి, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్

● ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్

శ్రీరాంపూర్: సింగరేణిలో భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల ప్రభావిత ప్రాంతాలకు చెందిన గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించాలని బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని చేసిన పోరాట ఫలితంగానే ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేశారని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 2013లో గిరిజన ఉద్యోగులకు 665మంది బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆందోళన నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. దీనిపై 2013లో అసెంబ్లీ కమిటీ వేశారని పేర్కొన్నారు. ఆ కమిటీ నివేదిక మేరకు 665పోస్టుల భర్తీకై సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో గిరిజన ఉద్యోగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాములునాయక్, నోటిఫికేషన్ జారీకి ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకు న్యాయం కల్పించాలని నోటిఫికేషన్ విడుదల చేసిన సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ పవిత్రన్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 10వ తరగతి పాసైన గిరిజన యువకులు సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, చీఫ్‌లైజన్ ఆఫీసర్ బాలరాజులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ గ్రామపంచాయతీలకు రూ.2.72కోట్ల మంజూరు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి

శ్రీరాంపూర్: మంచిర్యాల జిల్లాలోని కోల్‌బెల్ట్ గ్రామ పంచాయతీలకు ఈ గడిచిన రెండేళ్ళలో కేంద్ర ప్రభుత్వం 2.72కోట్ల నిధులు మంజూరు చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోల్‌బెల్ట్‌లోని సింగాపూర్, తాళ్ళపల్లి, తీగల్‌పహాడ్, నస్పూర్ పంచాయతీ కేంద్రం మంజూరు చేసిందన్నారు.

సింగరేణిలో పని చేస్తున్న 20వేల మంది కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, బోనస్, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తమ పార్టీ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి విన్నవించిందన్నారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందించి సింగరేణి సీఎండీ శ్రీధర్‌తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, సంక్షేమ పథకాల అమలుకై నివేదిక ఇవ్వాలని ఆదేశించారన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కర్నె శ్రీధర్, జిల్లా కార్యదర్శి రంగారావు, ఆకుల అశోక్‌వర్ధన్, పిట్టల రవి, అగల్‌దూటి రాజు, బుద్దె రాజన్న, రమేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి, గోళ్ళ మహేందర్, శ్రీనివాస్, తూముల నరేష్‌లు పాల్గొన్నారు.

సింగరేణిలో యువ రక్తం

● పర్సనల్ ఆఫీసర్లుగా
33 మంది యువకులకు ప్రమోషన్లు

శ్రీరాంపూర్: సింగరేణి సంక్షేమ విభాగంలో యువ రక్తం తొణికిసలాడుతోంది. మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్‌గా ఏడాది క్రితం ఉద్యోగాల్లో చేరిన 33 మంది యువకులకు పర్సనల్ ఆఫీసర్లుగా ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లో 8మంది యువ సంక్షేమాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్ అధికారులు నియామకం అయిన తర్వాత వారికి రావాల్సిన ప్రమోషన్ పాలసీని కూడా అప్పుడే ప్రకటించింది. ఈ-1గ్రేడ్‌లో వారిని నియమించింది. సంస్థలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న పీజీ విద్యార్హత కలిగిన అంతర్గత కార్మికులు సంక్షేమాధికారులుగా ప్రమోషన్ సాధించినప్పటికీ వారికి ఈ-2, ఈ-3 గ్రేడ్‌లో పదోన్నతులు రాక బాధపడుతున్నారు. శుక్రవారం యువ పర్సనల్ ట్రైనీ అధికారులకు మాత్రం డైరెక్టర్‌గా ఈ-1గ్రేడ్ నుంచి ఈ-3గ్రేడ్‌కు సీనియర్ పర్సనల్ అధికారులు ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 సంక్షేమాధికారి రాజేష్, ఆర్కే-6గనిలో శ్యాంప్రసాద్, ఆర్కే-8గనిలో దేవెందర్‌రెడ్డి, ఆర్కే-7గనిలో శివకుమార్, ఎస్సార్పీ-3గనిలో రాజు, ఆర్కేన్యూటెక్ గనిలో రాజు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో రాజేశ్వర్‌లు శుక్రవారం సీనియర్ పర్సనల్ అధికారులుగా ప్రమోషన్లు పొందారు. ఈ విషయమై యువ అధికారులను ఆంధ్రజ్యోతి కలిసి వారి మనోభావాలను పంచుకుంది.

● సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది..

- ఆర్కే-5గని సంక్షేమాధికారి రాజేష్



సింగరేణిలో మా తాత, మా నాన్న పని చేశారు. అదే కుటుంబం నుంచి నేను సింగరేణిలో చేరా. నేను సింగరేణిలో అధికారిగా చేరి కార్మికులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా. సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది.

● అమ్మ కష్టపడి చదివించింది..

- ఎస్సార్పీ-3గని సంక్షేమాధికారి రాజు



నా తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో మా అమ్మ కష్టపడి చదివించింది. తర్వాత చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎంబీఏ పూర్తి చేశా. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో బ్యాంకులో జాబ్ వచ్చినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశంతో రాజీనామా చేశా. అనంతరం సింగరేణిలో సంక్షేమాధికారిగా ఉద్యోగం సంపాదించా. నావిజయాలకు నా కుటుంబ సభ్యులే కారణం.

● రైతు కుటుంబం నుంచి వచ్చా..

- ఆర్కే-8 సంక్షేమాధికారి దేవెందర్‌రెడ్డి



నాది వరంగల్ జిల్లా చంద్రయ్యపల్లె గ్రామం. నేను రైతు కుటుంబం నుంచి వచ్చా. అమ్మనాన్నల ప్రోత్సహంతో చదివి కష్టపడి ట్రైనీ పర్సనల్ అధికారిగా ఎంపికయ్యా. సంవత్సరం తిరిగేలోగా సీనియర్ పర్సనల్ అధికారిగా పదోన్నతి లభించింది. సంక్షేమాధికారిగా కార్మికులకు సహాయం చేసే ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.

'రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి'

శ్రీరాంపూర్: సీనియర్ కార్మికుల స్ఫూర్తితో మిగితా కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్కే-6గని మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు, ట్రామర్లు బీనవేన రాములు, గంగిరెడ్డి, బుచ్చయ్య, సపోర్టుమెన్ సయ్యద్‌మీర్, జనరల్ మజ్దూర్ పర్శ రాములు, గుడ్డేటి మల్లయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, అధికారులు శ్రీనివాసరావు, రాందాస్, శ్యాంప్రసాద్, నాయకులు మేడారపు సత్తయ్య, ముక్కెర రమేష్, రాజయ్య, సుధాకర్, లక్ష్మీనారాయణ, పోశెట్టి, మల్లేష్, శేషగిరి, కుమారస్వామి, బాపు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్కేన్యూటెక్ గనిలో పదవీ విరమణ పొందిన అంకూసయ్య, సమ్మయ్య, సత్యనారాయణ, రాములు, మల్లేష్‌లను గని మేనేజర్ వెంగళరావు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధికారులు బిక్షమయ్య, మధుసూదన్, లింగయ్య, మాధవ్, చారి, సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు నర్సయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఎస్సార్పీ-1గనిలో పదవీ విరమణ పొందిన అన్వర్, రవీందర్‌రావు, రాజిరెడ్డి, లక్ష్మణ్‌లను డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు రవికుమార్, మోహన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బాబు, రాజేందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి కొలిపాక సమ్మయ్య, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే-6గనిలో పదవీ విరమణ పొందిన కార్మికున్ని సన్మానిస్తున్న గని మేనేజర్ తదితరులు

● సుదీర్ఘ సర్వీసులో..

శ్రీరాంపూర్: సింగరేణిలో సుదీర్ఘ సర్వీసులో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు అధికారి కవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఓసీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన జనరల్ మజ్దూర్ కార్మికులు చిలక వైకుంఠం, ఈపీ హెల్పర్ లక్షెట్టి రాజంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మేనేజర్ కేవీ.రామారావు, ఇంజనీర్ రవీందర్, టీబీజీకేఎస్ నాయకుడు మహిపాల్‌రెడ్డి, రక్షణాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి పెంట శ్రీనివాస్, అధికారులు సరోత్తం, రామరాజు, మందల వీరయ్య, వెంకటయ్య, వెంకటరెడ్డి, రాయమల్లు, ప్రసాద్, శ్యాంసుందర్, రాజారవిచరణ్, సారంగపాణి, రాజేశ్వర్‌రావు, రమణారావు పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

ముంపు గ్రామాలుగా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

భూపాలపల్లిటౌన్: ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు 2 సమీపంలో ఉన్న కాలనీలకు ఓసీ గండం పొంచి ఉందని భావించిన ఆయా కాలనీలవాసులు సోమవారం ఆ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 2వ గనిని ఓసీ ప్రాజెక్టుగా మార్చిన విషయం విధితమే. కాగా ఈ ప్రాజెక్టు కింద ఫక్కీర్‌గడ్డ, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, కాకతీయకాలనీ, గాంధీనగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్, తదితర కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. అయితే ఓసీ ప్రాజెక్టు కింద తమ కాలనీలను ముంపు గ్రామాలుగా గుర్తించి తమ ఇళ్లకు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. దీంతో ఓసీ అధికారులు ఏరియా జీఎంకు సమాచారం అందించారు. ఆయన సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జిముడ శంకర్, బుర్ర మనోజ్, బిక్షపతి, రాజయ్య, సమ్మయ్య, రఘుపాల్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుతున్న సంఘాలు

● సెప్టెంబర్ 2వ వారంలో
గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

సింగరేణిలో యూనియన్ ఎన్నికలకు కార్మిక సంఘాలు సిద్ధమవుతున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే కేంద్ర కార్మిక శాఖ హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్‌రావును ఎన్నికల అధికారిగా నియమించింది. ఆగస్టులో యూనియన్‌తో, సింగరేణి యాజమాన్యంతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించి అందులో తేదీని ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 13 నుంచి 17 సంఘాలకు పోటీ చేసే అవకాశం ఉంది. టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాలు పోటీలో ఉండే అవకాశం ఉన్నది. ఎలాగైనా మరోసారి గుర్తింపును సాధించాలని టీబీజీకేఎస్ తమ శ్రేణులను సిద్ధం చేస్తుండగా ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, ఐఎన్‌టీయూసీలు గుర్తింపును సాధించాలని పట్టుదలతో ఉన్నాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్యన ఎన్నికల పొత్తు ఉండే అవకాశం ఉన్నది. ఇప్పటికే కేంద్ర స్థాయిలో ఇందుకు సంబంధించి చర్చలు కూడా జరిపారు. బీఎంఎస్, సీఐటీయూ, విప్లవ కార్మిక సంఘమైన ఐఎఫ్‌టీయూ కూడా ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తున్నాయి. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న జేబీసీసీఐ సమావేశాల్లో బొగ్గుగని కార్మికుల పదో వేతన ఒప్పందాన్ని చేసుకొని కార్మికులలో ప్రచారానికి వెళ్లాలని జాతీయ కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ఎన్నికల ముందే వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అమలు చేయించడానికి టీబీజీకేఎస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈసారి గుర్తింపును సాధించాలని ప్రధాన కార్మిక సంఘాలన్ని కూడా పోటీ పడనున్నాయి. ఎన్నికలను వెంటనే జరపాలని, సింగరేణి యాజమాన్యం కూడా కేంద్ర కార్మిక శాఖకు లేఖ అందించింది. జాతీయ కార్మిక సంఘాలు కూడా వెంటనే ఎన్నికలు జరపాలని, అయితే 4 సంవత్సరాల గుర్తింపు యూనియన్ కాలపరిమితిని రెండు సంవత్సరాలకు కుదించాలని, కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను ఇటీవలే ఢిల్లీలో కలిసి జాతీయ కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేశాయి.